జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్ ॥సంపుటి:1 ॥ సంచిక: 14 ॥శనివారం ॥ 13-6-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-



# సింగరేణి కార్మికులకు శుభవార్త

### త్వరలోనే మెడికల్ బోర్డు పునరుద్ధరణ

### కారుణ్య నియామకాల గరిష్ట వయోపరిమితి 40 ఏళ్లకు పెంపు

### నేడు మంచిర్యాలలో 335 మంది వారసులకు ఉద్యోగ పత్రాల అందజేత

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశం

హైదరాబాద్, జూన్ 12: సింగరే ణి కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంద ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. వివిధ కారణా లతో కొద్దికాలంగా నిలిచిపోయిన సింగరేణి మెడికల్ బోర్డు ప్రక్రియను అతి త్వరలోనే యథావిధిగా ప్రారం భించాల్సిందిగా -2 వ పేజీలో...



# లాజిస్టిక్స్ రంగంపై దృష్టి

## లాజిస్టిక్స్ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, జూన్ 12**

హైదరాబాద్‌లో వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంత ర్జాతీయ షిప్పింగ్, లాజిస్టిక్స్ సదస్సు–2026లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ, విదేశాలకు చెందిన పరిశ్రమల ప్రతినిధులు, లాజిస్టిక్స్ రంగ నిపుణులు, విధాన నిర్ణేతలు, వ్యాపారవే త్తలతో మంత్రి విస్తృతంగా చర్చలు జరిపా రు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో లాజిస్టిక్స్ రంగ ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగు తోందని ఆయన పేర్కొన్నారు. సదస్సులో మాట్లాడిన మంత్రి, సరఫరా వ్యవస్థల బలోపేతం, (మిగతా 2వ పేజీలో)





# తెలంగాణ అభివృద్ధిపై రాహుల్ గాంధీతో సీఎం చర్చ

**న్యూఢిల్లీ, జూన్ 12 :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సంద ర్భంగా తెలంగాణ అభివృద్ధికి సంబంధిం చిన పలు కీలక అంశాలపై ఆయనతో విస్తృతంగా చర్చించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.


(మిగతా 2వ పేజీలో)

# ఎవరితోనూ పొత్తులుండవ్.. పోటీ భాజపాతోనే

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సీఎం రేవంత్‌రెడ్డితో తనకు వ్యక్తిగత పంచాయితీ లేదని.. ప్రభుత్వాన్ని నడుపుతున్న విధానం తనతో సహా చాలా మందికి నచ్చడంలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలో ఉందని.. హైదరాబాద్‌లో వర్షం పడి ప్రజలకు ఇబ్బంది ఎదురైతే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. గతంలో 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ.. నగరాన్ని అద్దంలా మాకు అప్పగిస్తే.. మేం చెడగొట్టామా? అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడారు.





# అభివృద్ధి సంక్షేమంపై దృష్టి

## రెండేళ్ల పాలనపై చంద్రబాబు

**తిరుపతి, జూన్ 12 :**

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినే డులో నిర్వహించిన

(మిగతా 2వ పేజీలో)



# అస్సాం-నాగాలాండ్ ఒప్పందం

## చమురు తవ్వకాలకు మార్గం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో కేంద్ర ప్రభుత్వం, అస్సాం ప్రభుత్వం, నాగాలాండ్ ప్రభుత్వం మధ్య త్రైపాక్షిక అవగాహన ఒప్పందం కుదిరింది. అస్సాం-నాగాలాండ్ సరిహద్దు ప్రాంతా ల్లో ఖనిజ చమురు అన్వేషణ, ఉత్పత్తి కార్యకలాపాలను సులభతరం చేయడం లక్ష్యంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

**న్యూఢిల్లీ, జూన్ 12**

ఈ చారిత్రాత్మక ఒప్పందం ఈశాన్య భారతదేశంలో ఇంధనం, పెట్టుబడులు, ఆర్థికాభివృద్ధికి కొత్త మార్గాలను తెరవనుం దని అమిత్ షా పేర్కొన్నారు. అస్సాం, నాగాలాండ్ రాష్ట్రాలతో పాటు మొత్తం ఈశాన్య ప్రాంత అభివృద్ధికి ఈ ఒప్పందం కీలకంగా మారుతుందని ఆయన అభిప్రా యపడ్డారు.నాగాలాండ్‌లో ఉన్న విస్తార మైన చమురు, (మిగతా 2వ పేజీలో)



# ప్రభుత్వ ఆస్పత్రిలో మంత్రి తనిఖీ

**ములుగు, జూన్ 12 :**

ములుగు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి పలు విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. క్రిటికల్ కేర్‌విభాగాన్ని సందర్శించిన మంత్రి అక్కడ రోగులకు అందుతు న్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర వైద్య సేవల నాణ్యతను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డయాలసిస్ యూనిట్‌ను పరిశీలించిన మంత్రి, రోగులకు అందుతున్న సేవలు, వైద్య సిబ్బంది అందుబాటుపై వివరాలు తెలుసుకున్నారు.



# కాంగ్రెస్ పాలనపై హరీశ్ విమర్శలు

**జమ్మికుంట, జూన్ 12**

హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంటలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన, రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం (మిగతా 2వ పేజీలో)



# ప్రజలు ఇచ్చింది అధికారం కాదు.. బాధ్యత

## కూటమి రెండేళ్ల వేడుకల్లో పవన్

తిరుపతి, జూన్ 12: ప్రజలు కేవలం ఓటేయ రు.. చరిత్రనూ రాస్తారంటూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. తిరుపతి జిల్లా దామినేడు సమీపంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తైన సందర్భంగా నిర్వహించిన రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం బహిరంగ

(మిగతా 2వ పేజీలో)



# హైదరాబాద్‌లో భారీ వర్షం

నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. చందానగర్, మియాపూర్, జేఎన్టీయూ, కేపీహెచ్‌బీ, జీడిమెట్ల, సనత్‌నగర్, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, నాంపల్లి, అబిడ్స్, కోఠి, బషీర్‌బాగ్, నారాయణగూడ, లంగర్‌హౌస్, కార్వాన్, గోల్కొండ, అత్తాపూర్, హైదర్‌గూడ, రాజేంద్రనగర్, మెహిదీపట్నం పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పలుచోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి. వర్షానికి ప్రధాన రహదారిపైకి భారీగా వరదనీరు చేరుతోంది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.

# నేటి రాశి ఫలాలు

**మేషం :** ప్రారంభించిన పనులలో ఆటంకాలు ఎదురైనప్పటికీ అధిగమిస్తారు. ఆపదలు తొలగుతాయి. సంబంధబాంధవ్యాలను పటిష్టం చేసుకోవడం మంచిది. ఆచితూచి మాట్లాడాల్సి ఉంటుంది. విష్ణు సహస్రనామ పారాయణ, అష్టలక్ష్మీ స్తోత్రం పఠిస్తే మంచిది.

**వృషభం :** మనోబలంతో ముందుకు సాగి అనుకున్నది సాధిస్తారు. అవసరానికి తగిన సహాయం అందుతుంది. బంధుమిత్రులతో కలిసి కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భోజన సౌఖ్యం కలదు. ఇష్టదైవారాధన శుభప్రదం.

**మిథునం :** వృత్తి, ఉద్యోగ, వ్యాపారాది రంగాలలో ఆశించిన ఫలితాలు ఉన్నాయి. ఉత్సాహంగా, ముందుకు సాగండి. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. ఒక సంఘటన సంతోషాన్ని కలిగిస్తుంది. శ్రీఆంజనేయస్వామిని ఆరాధిస్తే బాగుంటుంది.

**కర్కాటకం :** ప్రారంభించిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తిచేయగలుగుతారు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాది రంగాలలో అనుకూలమైన వాతావరణం ఉంటుంది. మీ అధికార పరిధి పెరుగుతుంది. సంతానాభివృద్ధికి సంబంధించిన శుభవార్త వింటారు. గణనాయకాష్టకం పఠిస్తే మంచిది.

**సింహం :** అభివృద్ధికి సంబంధించిన శుభవార్త వింటారు. ఒత్తిడి పెరగకుండా చూసుకోవాలి. కుటుంబ సభ్యుల మాట వినండి, మంచి జరుగుతుంది. ఇష్టదైవ సందర్శనం ఉత్తమం.

**కన్య :** మీ అధికార పరిధి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లాభాలు ఉన్నాయి. బంధువులతో ఆనందాన్ని పంచుకుంటారు. గణపతిని ఆరాధిస్తే ఇంకా మంచి ఫలితాలు పొందగలరు.

**తుల :** అదృష్ట ఫలితాలు ఉన్నాయి. మీ మీ రంగాల్లో మంచి జరుగుతుంది. కొన్ని వ్యవహారాలలో ధైర్యంగా వ్యవహరించి అందరి నుంచి ప్రశంసలు అందుకుంటారు. శివారాధన శుభకరం.

**వృశ్చికం :** శుభ ఫలితాలు ఉన్నాయి. మీ బుద్ధిబలంతో అందరినీ ఆకట్టుకుంటారు. కుటుంబాభివృద్ధికి సంబంధించిన శుభవార్త వింటారు. మానసికంగా ఉల్లాసంగా ఉత్సాహం గా ఉంటారు. ఇష్టదైవారాధన శ్రేయస్సును ఇస్తుంది.

**ధనుస్సు :** పెద్దల సహకారం మీ అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రారంభించిన పనులలో ఆటంకాలు ఎదురైనప్పటికీ వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తారు. ముందుజాగ్రత్త లేకపోవడం వల్ల అనవసర ఖర్చులు వస్తాయి. కొన్ని సంఘటనలు బాధ కలిగిస్తాయి. హనుమాన్ చాలీసా పఠిస్తే మంచి ఫలితాలు లభిస్తాయి.

**మకరం :** ప్రారంభించిన పనులను పట్టుదలతో పూర్తిచేస్తారు. శుభకార్యక్రమాలలో పాల్గొంటారు. కుటుంబంలో కాస్త ఇబ్బందికర వాతావరణం ఏర్పడుతుంది. దక్షిణామూర్తి స్తోత్రం చదివితే మంచిది.

**కుంభం :** మధ్యమ ఫలితాలు ఉన్నాయి. ప్రారంభించిన పనులలో ఆటంకాలు ఎదురవుతాయి. బుద్ధిబలంతో వ్యవహరిస్తే సరిపోతుంది. చిన్నపాటి సమస్యలు ఉన్నప్పటికీ మీ బుద్ధిబలంతో వాటిని అధిగమిస్తారు. దుర్గాష్టకం చదివితే మంచిది.

**మీనం :** అవసరానికి తగిన సహాయం అందుతుంది. బంధుమిత్రుల సలహాలు సూచనలు పాటించకపోవడం వల్ల ఇబ్బందులు పడతారు. ప్రణాళిక లేకపోవడంవల్ల అనవసర ఖర్చులు పెరుగుతాయి. అలసట పెరుగుతుంది. శివారాధన శ్రేయస్కరం.



# ప్రజలు ఇచ్చింది అధికారం కాదు..బాధ్యత

మొదటి పేజీ తరువాయి

సమస్యలకూ అదే మూలమవుతుందని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అహంకారం, విధ్వంసంపై సాధించిన చారిత్రక విజయమే కూటమి ప్రభుత్వ ఆవిర్భావమని వ్యాఖ్యానించారు. కులాలు, ప్రాంతీయతల పరిమితులను దాటితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసమే కూటమి ఏర్పడిందని, ఇది అధికారం పంచుకోవడానికి కాదని, బాధ్యతలు పంచుకోవడానికి ఏర్పడిన కూటమి అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రజలు కూటమికి కేవలం అధికారం ఇవ్వలేదని, రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను అప్పగించారని అన్నారు. ఆ బాధ్యతను నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు.పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాజ్యాంగం, చట్టాలను లోతుగా అధ్యయనం చేశానని పవన్ తెలిపారు. అనంతరం గ్రామాల్లో పరిస్థితులను పరిశీలించినప్పుడు ఎన్నో కఠిన వాస్తవాలు తనకు తెలిశాయని చెప్పారు. గ్రామ పంచాయతీలకు బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయడానికి కూడా నిధులు లేని పరిస్థితి ఎదురైందని వెల్లడించారు. పంచాయతీలకు రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో గ్రామస్థాయి పరిపాలన తీవ్రంగా బలహీనపడిందని, నిధుల కొరతతో పాటు అధికారుల బాధ్యతల విషయంలో కూడా స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చిందని పేర్కొన్నారు.

గ్రామస్థాయి వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. గ్రామ సమస్యలకు పరిష్కారం గ్రామంలోనే జరగాలని, గ్రామస్థాయిలో పూర్తికావాల్సిన అంశాలు మండల స్థాయికి వెళ్లే పరిస్థితి ఉండకూడదన్నారు. గ్రామాల నుంచే బలమైన నాయకత్వం రావాలని, రైతుల ఆశలు, మహిళల ఆత్మవిశ్వాసం, యువత ఉపాధి అవకాశాలు గ్రామ పంచాయతీల ద్వారానే ప్రారంభం కావాలని చెప్పారు. గతంలో పంచాయతీరాజ్ సంస్కరణల కోసం అనేక కమిటీలు వచ్చినప్పటికీ, ఇప్పుడు వాటిని ఆచరణలోకి తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు.ఎన్నికల సమయంలో జనసేనకు కేవలం 21 సీట్లు కేటాయించడంపై అనేక విమర్శలు వచ్చాయని పవన్ గుర్తు చేశారు. అయితే ప్రజల ఆశీర్వాదంతో జనసేన పోటీ చేసిన ప్రతి స్థానంలో విజయం సాధించి 100 శాతం స్ట్రైక్ రేట్ నమోదు చేసిందన్నారు. ఆ సమయంలో విమర్శించిన వారే ఇప్పుడు ఆశ్చర్యపోతున్నారని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రజలు కేవలం ఓటు మాత్రమే వేయరని, చరిత్రను కూడా రాస్తారని అన్నారు. ప్రజలు మౌనంగా కనిపించినా సరైన సమయంలో తమ తీర్పుతో చరిత్రను మార్చగలరని 2024 ఎన్నికలు నిరూపించాయని చెప్పారు. ఆ ఎన్నికల ఫలితాలు రాష్ట్రానికి కొత్త ఆశలు, రాబోయే తరాలకు కొత్త నమ్మకాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ చారిత్రక విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ రాజకీయాలపై కూడా స్పందించిన పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వాన్ని ప్రశంసించారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమిష్టి కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోగలిగామని పేర్కొన్నారు. అయితే ఇటీవల స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు



కోల్పోవడం తీవ్ర విషాదకరమని అన్నారు. ఆ దుర్ఘటన పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, తొలుత జూన్ 9న నిర్వహించాల్సిన ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసి ఇప్పుడు నిర్వహిస్తున్నామని వివరించారు.

## రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న నాయకుడిగా రాహుల్ గాంధీ అందిస్తున్న మార్గదర్శకత్వం తమకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర పురోగతికి అవసరమైన పలు విషయాలపై అభిప్రాయాలను పంచుకున్నట్లు వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించినట్లు తెలిపారు. రాహుల్ గాంధీతో ప్రతి సమావేశం కొత్త ఉత్సాహాన్ని, ప్రేరణను అందిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దేశ, రాష్ట్ర పరిస్థితులపై ఆయనకు ఉన్న అవగాహన, దూరదృష్టి ఎంతో విలువైనదని అన్నారు.

తెలంగాణను దేశంలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇందుకు పార్టీ జాతీయ నాయకత్వం నుంచి లభిస్తున్న మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు.

## అస్సాం-నాగాలాండ్ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

సహజవాయువు,ఖనిజ సంపదలను సమర్థంగా విని యోగించుకోవడానికి ఈ ఒప్పందం దోహదపడనుంది. దీంతో దేశం విదేశీ చమురు, వాయువు దిగుమతులపై ఆధారపడే పరిస్థితి కొంత మేర తగ్గే అవకాశాలు ఉన్నాయని కేంద్రం పేర్కొంది. ఈశాన్య ప్రాంతంలో శాంతి, భద్రత పరిస్థితులు గణనీయంగా మెరుగుపడ్డాయని అమిత్ షా తెలిపారు.గతంతో పోలిస్తే దాదాపు 80 శాతం ప్రాంతం నుంచి ప్రత్యేక సాయుధ బలగాల చట్టం తొలగించబడిందని, భవిష్యత్తులో మొత్తం ఈశాన్య ప్రాంతం ఈ చట్టం పరిధి నుంచి బయటపడే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం ఈశాన్య ప్రాంత అభివృద్ధిని తన ప్రాధాన్య కార్యక్రమాల్లో ఒకటిగా తీసుకుం దని హోంమంత్రి పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనలో ఈ ప్రాంతం వేగంగా పురోగమిస్తోందని తెలిపారు. అస్సాం, నాగాలాండ్ రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కలిసి కుదుర్చుకు న్న ఈ ఒప్పందం సహకార సమాఖ్య స్ఫూర్తికి గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని అమిత్ షా పేర్కొన్నారు.

## లాజిస్టిక్స్ రంగంపై దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ వాణిజ్య విస్తరణ, ఎగుమతుల పెరుగుదలలో లాజిస్టిక్స్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రపంచ మార్కెట్లు పరస్పరం అనుసంధానమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వేగవంతమైన రవాణా వ్యవస్థ, ఆధునిక గిడ్డంగులు, సమర్థవంత మైన సరఫరా గొలుసు వ్యవస్థ అవసరం మరింత పెరిగిందన్నారు. పరిశ్రమల అభివృద్ధికి లాజిస్టిక్స్ రంగం వెన్నెముకగా మారిందని వ్యాఖ్యానించారు.భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న నేపథ్యంలో లాజిస్టిక్స్ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం అత్యంత అవసరమని మంత్రి పేర్కొన్నా రు. కృత్రిమ మేధస్సు, డిజిటల్ పరిష్కారాలు, స్వయంచాలక వ్యవస్థల వినియోగంతో రవాణా, నిల్వ, పంపిణీ సేవలు మరింత సమర్థవంతంగా మారుతున్నాయని చెప్పారు. ఈ మార్పులను అందిపుచ్చుకోవడం ద్వారా అంతర్జాతీయ పోటీలో ముందంజలో నిలవవచ్చని అభిప్రాయపడ్డారు. తెలంగాణను ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని శ్రీధర్ బాబు వెల్లడించారు.రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా మరిన్ని సంస్థలను తెలంగాణకు ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధి, ఎగుమతుల విస్తరణ, ఉపాధి అవకాశాల సృష్టిలో లాజిస్టిక్స్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. రాబోయే కాలంలో ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత శక్తివంతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ సదస్సు ద్వారా పరిశ్రమలు, నిపుణులు, విధాన నిర్ణేతలు ఒకే వేదికపైకి వచ్చి భవిష్యత్ అవకాశాలపై చర్చించడం సంతోషకరమని శ్రీధర్ బాబు అన్నారు. లాజిస్టిక్స్ రంగ అభివృద్ధికి సంబంధించిన విలువైన సూచనలు, అభిప్రాయాలు ప్రభుత్వానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ, తెలంగాణను అంతర్జాతీయ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## రెండేళ్ల పాలనపై చంద్రబాబు వివరణ

(మొదటి పేజీ తరువాయి)

"రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" విజయోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి సంపద సృష్టి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆదాయ వనరులు పెరిగితేనే సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయగలమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నామని చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్న దని చంద్రబాబు విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులు, సంస్థలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ఆరోపించారు. 2019 తర్వాత రాష్ట్రంలో విధ్వంసకర పాలన కొనసాగిందని, దాని ప్రభావంతో పరిశ్రమలు, పెట్టుబడులు దూరమయ్యాయని అన్నారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

## సింగరేణి కార్మికులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియపై పూర్తి విశ్వాసం ఉంచి కార్మికులు సహకరించాలని కోరారు. ఇటీవల కారుణ్య నియామకాలు, డిపెండెంట్ ఉద్యోగాలకు అర్హత సాధించిన 335 మంది వారసులకు ఈ నెల 13న మంచిర్యాలలో జరిగే కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో 2,657 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వీటిలో 2,102 కారుణ్య నియామకాలు ఉండగా, 555 ప్రత్యక్ష నియామకాలు చేపట్టినట్లు వివరించారు. కారుణ్య నియామకాల వయోపరిమితిని 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెంచడం ద్వారా మరింత మంది అర్హులకు అవకాశం కల్పించామని తెలిపారు. ఇప్పటికే 200 మందికి పైగా లబ్ధి పొందినట్లు వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా సింగరేణి ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయం కల్పించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే రూ.10 లక్షల ఉచిత సహజ బీమా సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా ప్రమాద బీమా సదుపాయం కల్పించామని పేర్కొన్నారు. గత రెండేళ్లలో సింగరేణి కార్మికులకు రూ.1,500 కోట్ల లాభాల వాటా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. సింగరేణిలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ఏరియా ఆసుపత్రులను ఆధునికీకరిస్తున్నామని, గోదావరిఖనిలో అత్యాధునిక వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల వైద్య సేవల కోసం ప్రతి సంవత్సరం భారీగా నిధులు వెచ్చిస్తున్నామని పేర్కొన్నారు. సింగరేణి విస్తరణ, కొత్త బొగ్గు బ్లాకుల సాధన ద్వారా భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దనసరి అనసూయ సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, సింగరేణి ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై హరీశ్ విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. హుజూరాబాద్ ప్రాంతానికి ప్రత్యేక చరిత్ర ఉందని హరీశ్‌రావు అన్నారు. ఉద్యమ కాలం నుంచి ప్రతి ఎన్నికలోనూ బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా నిలిచారని గుర్తు చేశారు. రైతు బంధు, దళిత బంధు వంటి పథకాలు హుజూరాబాద్ నుంచే ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉప్పల్ రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన రైల్‌రోకో కార్యక్రమం రాష్ట్ర ఉద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమం పూర్తిగా దెబ్బతిందని హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా రైతు బంధు పథకం ఆగలేదని, 11 విడతల్లో వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ప్రస్తుతం రైతు బంధు అమలులో కోతలు విధించారని, రైతు బీమా పథకం కూడా సక్రమంగా అమలు కావడం లేదని విమర్శించారు.

శ్వేత

# సంపాదకీయం

శనివారం 13-6-2026

## బడిలోనే.. దేశ భవిష్యత్‌కు పునాది!

విద్యావైద్యమే పేదరిక నిర్మూలనకు సామాజిక పురోభివృద్ధికి దోహదపడతాయని సిఎం రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్‌లో చెప్పిన మాటలు అక్షర సత్యాలు. కులరహిత సమాజానికి ఇది దోహదపడుతుందని కూడా అభిప్రాయపడ్డారు. అయితే ఇది ఎంతవరకు ఆచరణ చేస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకునే సమయం వచ్చింది. స్కూళ్లు తెరవబోతున్నారు. గత రెండున్నరేళ్లుగా స్కూళ్లను ఏ మేరకు అభివృద్ధి చేశారో చెప్పాలి. వసతి గృహాలు మృత్యుకుహరాలుగా మారాయి. యంగ్ ఇండియా స్కూళ్లు అంటూ ఊదర గొట్టడం కాకుండా ఉన్న స్కూళ్లను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలి. ఒకవేళ యంగ్ ఇండియా స్కూళ్లు కావాలనుకుంటే..వాటితో పాటు ఉన్న స్కూళ్లను బలోపతేం చేయాలి. స్కూళ్లను హాస్టళ్లను అనుసంధానించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. దీనిగురించి పట్టించుకోవడం లేదు. పాఠశాలల తో వసతిగృహాలను అనుసంధానించి, సకల సౌకర్యాలు కలిగిస్తే...సిఎం రేవంత్ కోరుకున్న కులరహిత విద్యావిధానం సాధ్యమవుతుంది. అందుకు పెద్దగా పెట్టుబడులు అవసరం లేదు. ఇప్పుడు ఖర్చు చేస్తున్న బడ్జెట్‌లోనే కలెక్టర్లకు ఈ పని అప్పగించి పర్యవేక్షిస్తే సత్వర విజయం సాధించవచ్చు. ఎందుకంటే...స్వేచ్ఛా వాతావరణంలో ఆడుతూ.. పాడుతూ గడపాల్సిన బాలలు పనిలో బందీ అవుతున్నారు. అక్షరాలు దిద్దాల్సిన సమయంలో పత్తి చేలలో పనిచేస్తున్నారు. పుస్తకాల సంచీతో బడికి వెళ్లాల్సిన వారు హోటళ్లు, మెకానిక్ షెడ్లలో కార్మికులుగా మారుతున్నారు.. అక్షరాలు దిద్దాల్సిన చేతులతో బట్టీల్లో ఇటుకలను మోస్తున్నారు. అందుకు తల్లిదండ్రుల పేదరికమే ప్రధాన కారణం.

చదువు ప్రాధాన్యంపై వారికి అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యత ఇతర కారణాలని చెప్పవచ్చు. పేదరికం బాలల పాలిట శాపంగా మారకుండా ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించే బాధ్యత గ్రామాలకు అప్పగించాలి. సర్పంచ్‌లను ఇందుకు బాధ్యులను చేయాలి. ఆర్థిక స్థోమత లేక,కుటుంబ పోషణ భారమై తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి బదులు పనులకు పంపిస్తున్నారు. కొందరు గొర్రెలు, పశువుల కాపరులుగా మారుతున్నారు. మరికొందరు బాలలు యాచకులుగా వీధుల్లో కనిపించడం ఆవేదన కలిగిస్తోంది. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ఎన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నా పూర్తిస్థాయి ఫలితాలు సాధ్యం కావడం లేదు. పట్టణ శివారు ప్రాంతాల్లో ఇటుక బట్టీల్లో బాలలు కూలీలుగా పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల రిజిస్టర్‌లో పేర్లు ఉన్నా.. బాలలు మాత్రం పత్తిచేలల్లో, ఇటుకల బట్టీల్లో పని చేస్తుంటారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో ఇలా వందలాది మంది బాల కార్మికులను గుర్తించారు. ఈ క్రమంలో మళ్లీ స్కూళ్లు తెవరబోతున్న క్రమంలో పిల్లల సంఖ్య పెంచాలని విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఒక ప్రణాళిక లేకపోవడం వల్ల వారు పాఠశాల వరకు రాలేకపోతున్నారు. పిల్లలకు ఉచితంగా భోజనం కల్పిస్తున్నా ఆకర్శించలేకపోతున్నారు. ఇందుకోసం గ్రామస్థాయిలో సర్వే చేయిలి. స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలి. ఎందుకంటే దేశ భవిష్యత్ పాఠశాల నుంచే మొదలవుతుంది. ఆరోగ్యకరమైన సమాజం కావాలంటే చదువు కావాలన్న సంకల్పాన్ని నెరవేర్చడం అవసరం. ఇందుకోసం ప్రణాళిక అవసరం. వసతి గృహాల్లో వసతులు లేవు. అలాంటి వాటిని నడిపే బదులు గ్రామాల్లోనే తల్లిదండ్రుల వద్ద పిల్లలను అప్పగించి, స్కూళ్లకు పంపడం నేర్పించాలి. స్కూళ్లో పెన్సిల్ మొదలు, పుస్తకాలు బట్టలు, ఫీజులు ఉచితం చేయాలి. కులమతాలకు అతీతంగా చేసి మంచి భోజన వసతులు స్కూళ్లలోనే కల్పించాలి. అప్పుడు పిల్లలు ఇంటినుంచే స్కూళ్లకు వచ్చేందుకు ఇష్టపడతారు. తల్లిదండ్రులు కూడా ఇందుకు ఒప్పుకుంటారు. ఇది పెద్దగా బడ్జెట్‌తో కూడుకున్న పనికాదు. ఇప్పుడు హాస్టళ్లకు పెడుతున్న ఖర్చుతో దీనిని నెరవేర్చవచ్చు.

ఇలా చేస్తే వారే రేపటి పౌరులుగా తయారవుతారు. మనం నేర్పిన నడవడిక, మనం తీర్చిదిద్దిన అక్షరాలు వారి జీవిత గమ్యానికి బాటలు వేస్తాయి. పిల్లలు ఎలా ఎదిగాలి, ఫలితాలు రాబట్టేలా ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలి. సమాజాభివృద్ధికి ఉపయోగపడే వ్యక్తిత్వ వికాసాన్ని పిల్లలు పుణికి పుచ్చుకునేలా బడిలోనే పునాది వేయాల్సి ఉంటుంది. గత అనుభవాలను మననం చేసుకుంటూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ బడి పట్ల సమాజానికి నమ్మకం కలిగేటట్లు కార్యాచరణ సిద్దం చేస్తే మంచిది. ఇందుకు తల్లిదదండ్రులను, గ్రామంలో పెద్దలను పలకరిస్తే బోలెడు సమాచారం చెబుతారు. ప్రభుత్వ బడి బాగా నడుస్తుందంటే మన సమాజం బాగుపడ్డట్లుగానే భావించాలి. ఎందుకంటే ఇప్పటికీ ఇంకా ప్రభుత్వ బడి పట్ల నమ్మకం కలిగిన తల్లిదండ్రులు ఈ సమాజంలో ఉన్నారు. వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు నాలుగు అక్షరాలు, నైతిక విలువలు నేర్పే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాల్సిందే. ఆటంకాలు ఎన్నొచ్చినా ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను తిప్పినా.. పిల్లలకు తగు న్యాయం చేయటం కూడా ఉపాధ్యాయుల బాధ్యత. అలాగే పిల్లలకు బోధన చేసే ఉపాధ్యాయులకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులు బడిలో పిల్లలకు బోధన మాత్రమే చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. పాస్ టార్గెట్లు పెట్టడం వల్ల పిల్లలలో సృజనాత్మకత దెబ్బ తింటుంది. బట్టీయ పద్ధతి వల్ల సృజనాత్మకంగా ఆలోచించటం మరచి భవిష్యత్తు అంతా ఎదుటి వాళ్ళ మీద ఆధారపడటం తప్ప తనంతట తను బతకడం అలవాటు లేని పరిస్థితులలోకి నెట్టివేయబడతారు. ఇవన్నీ అధిగమించాలంటే ప్రభుత్వ సంకల్పమే ముఖ్యం. నీతి ఆయోగ్ సమావేశంలో చెప్పిన అంశాలను ఆచరణలో పెట్టాలి. అందుకు అనుగుణంగా ముందు రాష్ట్రంలోని పాఠశాలల పరిస్థితులను తెలుసుకుని వాటిని బాగు చేయాలి. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపగలిగేలా పరిస్థితుల్లో మార్పు తీసుకుని రావాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీని కూడా అరికట్టాలి. లక్షల్లో ఫీజులు కట్టడం కోసం తల్లిదండ్రులు నానా యాతన పడుతున్నారు. ఇది తప్పాలంటే ప్రభుత్వ బడులు బలోపేతం కావాలి. అందుకు సంకల్పం ఉంటే మార్పు సాధ్యమే.

# జగన్‌కు 'క్రెడిట్ చోరీ డిజార్డర్'

### మనది గూగుల్... వాళ్లది గొడ్డలి.. తిరుపతిలో మంత్రి లోకేశ్ ఫైర్ బ్రాండ్ స్పీచ్

తిరుపతి, జూన్ 12: కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడు వద్ద నిర్వహించిన భారీ విజయోత్సవ సభ రాజకీయ విమర్శలు, వ్యంగ్యాస్త్రాలు, భవిష్యత్ అభివృద్ధి హామీలతో వేడెక్కింది. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ప్రసంగంలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత రెండేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రస్తావిస్తూనే, గత వైఎస్సార్‌సీపీ పాలనపై ఘాటు విమర్శలు చేశారు.



**గూగుల్ వర్సెస్ గొడ్డలి**

మనది గూగుల్ సంస్కృతి అయితే వాళ్లది గొడ్డలి సంస్కృతి... మనది ఫైటర్ జెట్ వేగం అయితే వాళ్లది ఫ్యాక్షన్ రాజకీయాలు... మనది కియా వంటి ప్రపంచ స్థాయి బ్రాండ్ అయితే వాళ్లది కిడ్నాప్ సంస్కృతి... మనది క్రెడిబిలిటీ అయితే వాళ్లది క్రిమినాలిటీ అంటూ లోకేశ్ విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం, వైఎస్సార్‌సీపీ పాలన మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తూ మంత్రి నారా లోకేశ్ చేసిన పదప్రయోగాలు సభలో చప్పట్ల వర్షం కురిపించాయి. జగన్ పేరులో ఉన్న జీ అక్షరాన్ని ప్రస్తావిస్తూ, అది జెన్ జీ కాదని గొడ్డలి అని పేర్కొన్నారు

**'క్రెడిట్ చోరీ డిజార్డర్'పై సెటైర్లు**

రాష్ట్రానికి వచ్చే ప్రతి ప్రాజెక్టును తానే తీసుకొచ్చినట్లు వైఎస్సార్‌సీపీ ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేశ్ ఫైరయ్యారు. జగన్‌కు సీసీడీ (క్రెడిట్ చోరీ డిజార్డర్) అనే కొత్త వ్యాధి వచ్చిందంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం, కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పెట్టుబడులు, పరిశ్రమల విషయంలో కూడా వైఎస్సార్‌సీపీ క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో టీడీపీ తరచూ ప్రస్తావించిన "రెడ్‌బుక్" అంశాన్ని కూడా లోకేశ్ మరోసారి తెరపైకి తీసుకొచ్చారు. "ఇంకా ఎవరైనా రప్పా రప్పా అంటూ రెచ్చిపోతే చూస్తూ ఊరుకునేది లేదు. రెడ్‌బుక్ చట్ట ప్రకారం తన పని తాను చేసుకుంటూ పోతుంది" అని హెచ్చరించారు.

**వైఎస్సార్‌సీపీ పాలనపై కౌంటర్**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన వివాదాస్పద ఘటనలను ప్రస్తావిస్తూ లోకేశ్ తీవ్ర విమర్శలు చేశారు. దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్ ఘటన, మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో డ్రైవర్ సుబ్రమణ్యం మరణం వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఆ పాలనను అరాచక పాలనగా అభివర్ణించారు. అలాగే ఒకప్పుడు టీడీపీ జెండా లేకుండా చేస్తామని చెప్పిన వైఎస్సార్‌సీపీని ప్రజలే 11 స్థానాలకు పరిమితం చేశారని, టీమ్-11గా మార్చారని అన్నారు.

**రాయలసీమపై స్పెషల్ ఫోకస్**

రాజకీయ విమర్శల మధ్య అభివృద్ధి అంశాలకూ లోకేశ్ ప్రాధాన్యం ఇచ్చారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో రాయలసీమ అభివృద్ధి చెందిందని పేర్కొంటూ, త్వరలోనే లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో మిషన్ రాయలసీమను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. తిరుమల పవిత్రత అంశాన్ని కూడా లోకేశ్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లొద్దని గతంలో హెచ్చరించానని, దేవుడితో పెట్టుకున్నందుకే జగన్ కు ప్రస్తుత పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. తిరుపతి సభలో లోకేశ్ ప్రసంగం చూస్తే కూటమి ప్రభుత్వం ఇకపై పూర్తిస్థాయిలో రాజకీయ దూకుడు ప్రదర్శించబోతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేస్తూనే మరోవైపు వైఎస్సార్‌సీపీపై తీవ్ర రాజకీయ దాడులు కొనసాగించే వ్యూహాన్ని టీడీపీ అవలంబిస్తున్నట్లు స్పష్టమవుతోంది.



# తాడిపత్రిలో టెన్షన్..టెన్షన్

**పెద్దారెడ్డి ఇంటికి వెళ్లేందుకు జేసీ యత్నం**

**పెద్దారెడ్డిని అరెస్టు చేయాలని జేసీ ఆందోళన**

**కేతిరెడ్డి పెద్దారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

తాడిపత్రి, జూన్ 12: తాడిపత్రిలో ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయి. గత వైఎస్సార్సీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలను వేధించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆయన ఇద్దరు కుమారులను అరెస్టు చేయాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అంతేకాకుండా వీరితోపాటు మరో 24 మంది వైఎస్సార్సీపీ కార్యకర్తలను సైతం అరెస్టు చేయాలంటూ పెద్దారెడ్డి ఇంటికి వెళ్లేందుకు జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రయత్నించారు. దాంతో పోలీసులు జేసీ ప్రభాకర్‌రెడ్డిని అడ్డుకున్నారు. ఆపై పోలీసులపై జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే ర్యాలీల పేరుతో పెద్దారెడ్డే కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని జేసీ ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. తాము పోలీసులకు ఫిర్యాదు చేసినవారు కాకుండా వేరే వాళ్లు తాడిపత్రికి వస్తామంటే తమకేం అభ్యంతరం లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

**అసలేం జరిగిందంటే?**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల కూటమి పాలనపై విజయోత్సవ ర్యాలీ నిర్వహణకు జేసీ ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందంటూ వైఎస్సార్సీపీ నేతలు సైతం పిలుపునిచ్చారు. ఈ ర్యాలీకి ప్రముఖంగా వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. దాంతో రెండు పార్టీల నాయకులు ర్యాలీలకు సిద్ధం కావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో శాంతిభద్రతల దృష్ట్యా వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించాలని కోరారు. నిందితులపై వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

తాడిపత్రిలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. కార్యక్రమానికి హాజరయ్యేందుకు బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు ఆయన నివాసం వద్దే అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, కేతిరెడ్డి పెద్దారెడ్డికి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని అనంతపురానికి తరలించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆరోపించారు. ఆయన అరెస్టు విషయం తెలిసి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి అరెస్టుతో తాడిపత్రి పట్టణంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

**మంచం వేసుకుని జేసీ వినూత్న నిరసన**

జేసీ ప్రభాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట భారీ ఎత్తున బైఠాయించారు. జేసీ ఏకంగా మంచం వేసి పడుకొని నిరసన చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంగించినందున వారిపై కేసు నమోదు చేసేంతవరకు వెళ్లేది లేదంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి భీష్మించుకుని కూర్చున్నారు.



# రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్ వైపు

**కూటమిపై జనం విసిగిపోయారు**

**వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల**

తాడేపల్లి, జూన్ 12: సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను చంద్రబాబు దగా చేశారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా చంద్రబాబు పాలనలో దోపిడీ, హింస కొనసాగుతోందన్నారు. చంద్రబాబుకు రాజకీయంగా ఇదే లాస్ట్ టర్మ్. చంద్రబాబు పాలన అవినీతిలో కొత్త రికార్డులు సృష్టిస్తోందన్నారు. ఎన్టీఆర్‌ను గద్దెదించి చంద్రబాబు సీఎం పీఠమెక్కారు. వైఎస్సార్ ఆదర్శవంతమైన పాలన అందించారు. వైఎస్ జగన్ ఆచరణలో మంచి పాలన తీసుకొచ్చారు. చంద్రబాబు పాలనలో మార్పు వస్తుందని ఆశించాం.. కానీ అది జరగలేదని సజ్జల విమర్శించారు.

రాష్ట్రంలో ప్రతి వర్గాన్ని చంద్రబాబు మోసం చేశారని సజ్జల అన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజలంతా విసిగిపోయి.. వైఎస్ జగన్ వైపు చూస్తున్నారన్నారు. ప్రజల గొంతుక వినిపించేలా ఇవాళ నిరసనలు బ్రహ్మాండంగా జరిగాయన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలంతా రోడ్డు మీదకు వస్తున్నారని తెలిపారు. కూటమి సర్కార్ నిరసనలను అడ్డుకునే ప్రయత్నం చేసింది. పోలీసులతో నిరసనలను అణచివేయాలని చూశారు. పోలీసుల ఆంక్షలను దాటుకుని ప్రజలు నిరసనలను విజయవంతం చేశారు అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.



## ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై ఆందోళ

**హైదరాబాద్, జూన్**

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఉద్యోగులు, పెన్షన్ దారులకు హెల్త్ కార్డుల జారీ విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు, పెన్షన్ దారులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఉద్యోగులు, పెన్షన్ దారులకు హెల్త్ కార్డులు అందించలేదని విమర్శించారు. హెల్త్ కార్డుల అంశంపై కమిటీలు ఏర్పాటు చేసినప్పటికీ సమస్యకు పరి ష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మాట కమిటీ వినడం లేదో, కమిటీ మాట ముఖ్యమంత్రి వినడం లేదో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందడం లేదని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలు కూడా ఆలస్యంగా అందుతున్నాయని చెప్పారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. వేతన సవరణ కమిషన్ అమలుపై ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆయన అన్నారు. ఆరు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపించారు.




## విద్యా విస్తరణకు మల్లారెడ్డి అడుగు

**మేడ్చల్, జూన్ 12 :**

మేడ్చల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మాజీ మంత్రి మల్లారెడ్డి కొత్త విద్యా సంస్థలను ప్రారంభించారు. స్థానిక విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్, మల్లారెడ్డి పాఠశాలల శాఖలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాఠశాలల ప్రారంభోత్సవం సందర్భంగా మల్లారెడ్డి విద్యార్థులతో కలిసి ప్రత్యేకంగా గడిపారు. పిల్లలతో మమేకమై వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. మాజీ మంత్రి విద్యార్థులతో సరదాగా గడపడం అక్కడి వారిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ మరువలేనని అన్నారు.



## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అధికారులు

**మహబూబాబాద్, జూన్12 :**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల పరిషత్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడిలో మండల అభివృద్ధి అధికారి రాధిక, మండల పంచాయతీ అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. వెంచర్ అనుమతికి సంబంధించిన ఫైలు ఆమోదం కోసం లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ అధికారులు ఉచ్చుపన్ని ఈ దాడి నిర్వహించారు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. ఫిర్యాదుదారుడి నుంచి రూ.45 వేల లంచం స్వీకరిస్తున్న సమయంలో అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ఎంపీ డీవో కుమారుడిని కూడా ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కార్యాలయంలోనే డబ్బుల లావాదేవీలు జరుగుతుండగా ఏసీబీ బృందం ఒక్కసారిగా దాడి చేసి నిందితులను పట్టుకుంది. అనం తరం సంబంధిత ఆధారాలను స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టింది. ఈ వార్త నర్సింహులపేట మండలంలో వేగంగా వ్యాపించ డంతో పెద్ద సంఖ్యలో ప్రజలు మండల పరిషత్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కొంతకా లంగా కార్యాలయంలో వివిధ పనుల కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఏసీబీ చర్యలను స్థానికులు స్వాగతించారు.

# ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరణ

**ములుగు, జూన్ 12 :**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రజల నుంచి వినతులు, దరఖాస్తులు స్వీకరించారు. మల్లంపల్లి మండల పరిధిలోని గుర్తూర్ తండా, కొడిశలకుంట, ముద్దనూరు తండా, రామచంద్రపూర్, భూపాల్ నగర్, శివ తండ గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాలు, తాగునీరు, ఉపాధి వంటి అంశాలకు సంబంధించిన వినతులను అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే ఉద్దేశమని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోందన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయి లోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు తమ సమ స్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురా వాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు మహేందర్ జి., సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఐడీ కేంద్రంలో ఆధునిక సదుపాయాల ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 12 :**



హైదరాబాద్‌లోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. స్మార్ట్ ట్రైనింగ్ కంప్యూటర్ ల్యాబ్, షీ సైబర్ ల్యాబ్, మినీ కాన్ఫరెన్స్ హాల్‌లను ప్రారంభించి పోలీసు శాఖలో సాంకేతిక సామర్థ్యాల పెంపుపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో సీఐడీ ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు సైబర్ నేరాల దర్యాప్తు, డిజిటల్ ఫోరెన్సిక్ విశ్లేషణ, సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయనున్నాయి. ఆధునిక అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ కేంద్రాలు పోలీసు సిబ్బందికి శిక్షణ, పరిశోధన, దర్యాప్తు ప్రక్రియల్లో ఉపయోగపడనున్నాయని అధికారులు తెలిపారు. స్మార్ట్ ట్రైనింగ్ కంప్యూటర్ ల్యాబ్‌లో కృత్రిమ మేధస్సు ఆధారిత స్మార్ట్ బోర్డులు, డిజిటల్ వర్క్‌స్టేషన్లు, హైబ్రిడ్ లెర్నింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా అధికారులు, సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంలో మరింత నైపుణ్యం సాధించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఆధునిక నేరాల దర్యాప్తులో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. షీ సైబర్ ల్యాబ్ ద్వారా మహిళలకు సంబంధించిన సైబర్ నేరాల దర్యాప్తును మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ మోసాలు, సైబర్ వేధింపులు, డిజిటల్ నేరాలకు సంబంధించిన ఆధారాల విశ్లేషణలో ఈ ల్యాబ్ ఉపయోగపడనుంది. సాంకేతిక ఆధారాలతో నేరాల ఛేదన వేగవంతం చేయడమే లక్ష్యమని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐడీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం కీలకమని అన్నారు. పోలీసు అధికారుల సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే అవకాశాలు విస్తరిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని సాంకేతిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. పోలీసింగ్ రంగంలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని విస్తరించడం ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలమని అధికారులు అభిప్రాయపడ్డారు. సైబర్ నేరాల నియంత్రణ, డిజిటల్ దర్యాప్తు సామర్థ్యాల పెంపు, ఆధునిక శిక్షణా విధానాల అమలులో ఈ సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ పోలీసు శాఖను సాంకేతికంగా మరింత బలోపేతం చేసే దిశగా ఇది మరో ముందడుగుగా నిలిచింది.

# తెలంగాణ అభివృద్ధి లక్ష్యం

**హైదరాబాద్, జూన్ 12 :**



హైదరాబాద్‌లో వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ షిప్పింగ్, లాజిస్టిక్స్ సదస్సు--2026లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ, విదేశాలకు చెందిన పరిశ్రమల ప్రతినిధులు, లాజిస్టిక్స్ రంగ నిపుణులు, విధాన నిర్ణేతలు, వ్యాపారవేత్తలతో మంత్రి విస్తృతంగా చర్చలు జరిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో లాజిస్టిక్స్ రంగ ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. సదస్సులో మాట్లాడిన మంత్రి, సరఫరా వ్యవస్థల బలోపేతం, అంతర్జాతీయ వాణిజ్య విస్తరణ, ఎగుమతుల పెరుగుదలలో లాజిస్టిక్స్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రపంచ మార్కెట్లు పరస్పరం అనుసంధానమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వేగవంతమైన రవాణా వ్యవస్థ, ఆధునిక గిడ్డంగులు, సమర్థవంతమైన సరఫరా గొలుసు వ్యవస్థ అవసరం మరింత పెరిగిందన్నారు. పరిశ్రమల అభివృద్ధికి లాజిస్టిక్స్ రంగం వెన్నెముకగా మారిందని వ్యాఖ్యానించారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న నేపథ్యంలో లాజిస్టిక్స్ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం అత్యంత అవసరమని మంత్రి పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు, డిజిటల్ పరిష్కారాలు, స్వయంచాలక వ్యవస్థల వినియోగంతో రవాణా, నిల్వ, పంపిణీ సేవలు మరింత సమర్థవంతంగా మారుతున్నాయని చెప్పారు. ఈ మార్పులను అందిపుచ్చుకోవడం ద్వారా అంతర్జాతీయ పోటీలో ముందంజలో నిలవవచ్చని అభిప్రాయపడ్డారు. తెలంగాణను ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని శ్రీధర్ బాబు వెల్లడించారు. రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా మరిన్ని సంస్థలను తెలంగాణకు ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధి, ఎగుమతుల విస్తరణ, ఉపాధి అవకాశాల సృష్టిలో లాజిస్టిక్స్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. రాబోయే కాలంలో ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత శక్తివంతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

## బీజేపీపై పొంగులేటి విమర్శలు

**ఖమ్మం, జూన్ 12 :**



ప్రజల్లో గెలిచే శక్తి లేని భారతీయ జనతా పార్టీ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రాజకీయ ఆయుధంగా ఉపయోగించుకుంటోందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న ప్రాంతాల్లో ఓట్ల తొలగింపునకు కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల అవగాహన, శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నారని ఆరోపించారు. ముఖ్యంగా బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఇదే విధానాన్ని అనుసరించి ఎన్నికల్లో లబ్ధి పొందారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని అన్నారు. ప్రత్యర్థి పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పొంగులేటి ఆరోపించారు. ప్రజల మద్దతు లేని చోట ప్రత్యర్థుల ఓట్లను ప్రభావితం చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ఇటువంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకువెళ్తుందని స్పష్టం చేశారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన బాధ్యత నిర్వహిస్తారని మంత్రి తెలిపారు. ఓటర్ల జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా చూడటంతో పాటు అక్రమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్‌ఏల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై పార్టీ శ్రేణులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని పొంగులేటి సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని, ఎలాంటి పొరపాట్లు జరిగినా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ప్రతి ఓటు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ శిక్షణ శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంతో పాటు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# తెలంగాణలో వర్షాల జోరు

**హైదరాబాద్, జూన్ 12 :**



నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత కనిపిస్తున్నప్పటికీ, సాయంత్రం సమయానికి వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని మబ్బులు కమ్ముకుం టున్నాయి. దీంతో రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు నమోదవుతున్నాయి. ఈ మార్పులు ప్రజలకు వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగిస్తున్నాయి. వాతావరణ నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం ఈరోజు కూడా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా నాగర్‌కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అదే సమయంలో కుమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో కూడా ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు వీచే అవకాశముండటంతో రైతులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు. రుతుపవనాల రాకతో రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. గత కొన్ని వారాలుగా భానుడి భగభగలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడిన ప్రజలకు ప్రస్తుతం వాతావరణం కొంతమేర ఉపశమనం కలిగిస్తోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో చల్లని గాలులు వీచడం వల్ల ప్రజలు ఊరట పొందుతున్నారు. వ్యవసాయ రంగానికి కూడా ఈ వర్షాలు ప్రయోజనకరంగా మారనున్నాయని నిపుణులు చెబుతున్నారు. వర్షాల కారణంగా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉండటంతో పాటు ఖరీఫ్ సీజన్‌కు రైతులకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమవుతున్నారు.

# ఎయిమ్స్‌లో ఆయుధాల అవగాహన



**భువనగిరి, జూన్ 12 :**

జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఆదేశాల మేరకు భువనగిరి ఏఆర్ పోలీసు విభాగం ఆధ్వర్యంలో బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో ఆయుధాల పనితీరు, వినియోగ విధానం, భద్రతా ప్రమాణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఆర్ అదనపు ఎస్పీ వినోద్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయుధాలు ఎలా పనిచేస్తాయి, వాటి నిర్మాణం ఎలా ఉంటుంది, వాటిని నిర్వహించే సమయంలో పాటించాల్సిన నియమాలు ఏమిటి అనే అంశాలను పోలీసు అధికారులు సిబ్బందికి వివరించారు. ఆయుధాల వినియోగానికి సంబంధించిన ప్రాథమిక విషయాలను సులభంగా అర్థమయ్యేలా తెలియజేశారు. ఆయుధాల వినియోగంలో నిర్లక్ష్యం వల్ల జరిగే ప్రమాదాలు, వాటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆసుపత్రి సిబ్బందిలో ఆయుధాలపై సరైన అవగాహన పెంపొందించడంతో పాటు భద్రత పట్ల చైతన్యం కల్పించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో కూడా సూచనలు అందించారు. ప్రజా భద్రతకు సంబంధించిన అంశాల్లో అవగాహన కల్పించేందుకు యాదాద్రి భువనగిరి పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. సమాజంలో భద్రతా సంస్కృతిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లతీఫ్ ఉద్దీన్, ఆర్ఎస్ఐ వెంకటేశ్, ఇతర పోలీసు అధికారులు, ఎయిమ్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో సిబ్బంది పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తాళిపేరు కాలువపై కలెక్టర్ సమీక్ష



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 12 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం వీరభద్రపురం గ్రామ పరిధిలోని తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువను జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యక్షంగా పరిశీలించారు. కాలువ పరిస్థితులు, నీటి ప్రవాహం, ఆయకట్టు ప్రాంతాలకు సాగునీటి సరఫరా అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిశీలన సందర్భంగా తాళిపేరు ప్రాజెక్టు ద్వారా అందుతున్న సాగునీటి వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. చర్ల మండలం పెద్దమిడిసిలేరు వద్ద నిర్మించిన తాళిపేరు ప్రాజెక్టు ద్వారా సుమారు 24,700 ఎకరాల భూమికి సాగునీరు అందుతున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు ఎడమ కాలువ 46.46 కిలోమీటర్ల పొడవుతో ఉండి 34 పంపిణీ కాలువల ద్వారా దాదాపు 21,100 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందిస్తున్నట్లు వివరించారు. కాలువలో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే గడ్డి, చెత్త, మురుగు పేరుకుపోయిన ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. కాలువల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండరాదని, నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడకుండా వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. కాలువలో దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆయకట్టు చివరి భూముల వరకు కూడా సాగునీరు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి పంపిణీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి సాగునీరు అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్, రైతులకు సకాలంలో నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు. కాలువల నిర్వహణ సక్రమంగా ఉంటేనే పంటలు ఆశించిన స్థాయిలో పండుతాయని, అందువల్ల అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసీల్దార్ అశోక్ కుమార్, సాగునీటి శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ జానీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. తాళిపేరు ప్రాజెక్టు పరిధిలోని సాగునీటి వ్యవస్థను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# ఓటర్ల జాబితాపై శిక్షణ శిబిరం



**హుస్నాబాద్, జూన్ 12 :**

హుస్నాబాద్ పట్టణంలోని శుభం గార్డెన్స్‌లో నియోజకవర్గ స్థాయి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై బూత్ స్థాయి ప్రతినిధులకు అవగాహన, శిక్షణ శిబిరం నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏఐసీసీ ఇంచార్జి కార్యదర్శి సచిన్ సావంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలను బూత్ స్థాయి ప్రతినిధులకు వివరించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడం, తప్పుల సవరణ, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా ప్రాధాన్యాన్ని నాయకులు వివరించారు. సచిన్ సావంత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా పార్టీ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటర్ల జాబితా ఖచ్చితత్వం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పార్టీ ప్రతినిధులు చురుకుగా పనిచేయాలని కోరారు. శిక్షణ శిబిరంలో బూత్ స్థాయి ప్రతినిధులకు ఎన్నికల నిబంధనలు, ఓటర్ల నమోదు ప్రక్రియ, సవరణల దరఖాస్తుల నిర్వహణ, క్షేత్రస్థాయి సమన్వయం వంటి అంశాలపై వివరంగా శిక్షణ అందించారు. భవిష్యత్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ బీమా విభాగం చైర్మన్ పవన్ మల్లాది, మున్సిపల్ చైర్మన్, ఉపాధ్యక్షుడు, ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఉపాధ్యక్షులు, కౌన్సిలర్లు, ఇతర ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. శిక్షణ శిబిరం విజయవంతం కావడంతో పాటు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపిందని నాయకులు పేర్కొన్నారు.

## కాజీపేటలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**హనుమకొండ, జూన్ 12 :**

కాజీపేట 47వ డివిజన్ పరిధిలోని డీజిల్ కాలనీ, ఇంపీరియల్ కాలనీలలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. రూ.1.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డీజిల్ కాలనీ, ఇంపీరియల్ కాలనీలలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడంతో పాటు వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు కూడా తగ్గుతాయని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల కాలంలో 47వ డివిజన్‌లో రూ.6 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ వ్యవస్థ మెరుగుదల వంటి అనేక పనులు విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తాము ధైర్యంగా చెప్పగలుగుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. కాజీపేటలో గతంతో పోలిస్తే వచ్చిన మార్పులను ప్రజలే ప్రత్యక్షంగా గమనిస్తున్నారని చెప్పారు. ప్రతి కాలనీ అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల సహకారంతో మరిన్ని పనులు చేపడతామని తెలిపారు. అనంతరం పార్టీ సంస్థాగత బలోపేతంపై నాయకులతో సమావేశమయ్యారు.

# ఎమ్మెల్యేను కలిసిన ప్రజాప్రతినిధులు



**కుత్బుల్లాపూర్, జూన్ 12 :**

ప్రజా సంక్షేమమే పరమావధిగా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాస కార్యాలయం సందర్శించిన వారు పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేను కలుసుకున్నారు. వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను అందజేసి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అలాగే స్థానిక సమస్యలు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పలు వినతిపత్రాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. నియోజకవర్గ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగుతున్నాయని ఆయన అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు.



## వర్షాకాల సన్నద్ధతపై సమీక్ష

**మల్కాజిగిరి, జూన్ 12 :**

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ విస్తృత క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. శారదా నగర్, గడ్డియన్నారం, సరూర్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, విజయపురి కాలనీ, రామకృష్ణాపురం ప్రాంతాల్లో పర్యటించి వర్షాకాల సన్నద్ధత పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య, విపత్తు స్పందన, కీటక నియంత్రణ విభాగాల అధికారులు పాల్గొన్నారు. వర్షపు నీటి కాలువలు, ప్రధాన నాలాలు, చెరువుల అనుసంధాన మార్గాలు, నీరు నిలిచిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. గతంలో వర్షాల సమయంలో సమస్యలు ఎదురైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అక్కడ చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పలు ప్రాంతాల్లో కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్త, ఇతర వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. నాలాల్లో నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న ఆక్రమణలు, చెత్త నిల్వలను గుర్తించి తొలగించాలని సూచించారు.



## సమీకృత మార్కెట్ యార్డు పునఃప్రారంభం

**నారాయణపేట, జూన్ 12 :**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని సమీకృత మార్కెట్ యార్డును జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక శుక్రవారం పునఃప్రారంభించారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి చేస్తున్న పంటలకు మార్కెట్ సౌకర్యం కల్పించడంతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు. వారాంతపు మార్కెట్‌ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం సమీకృత మార్కెట్ యార్డులో సేంద్రీయ కూరగాయలు, పండ్లు, పూల ఉత్పత్తులు, ఆహార ధాన్యాలు, మహిళా సంఘాల తయారీ ఉత్పత్తులు, రాగి లడ్డూలు, జనపనార సంచులు, మట్టి కుండలు, మట్టి ఆభరణాలు, పచ్చళ్లు, వెదురు ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు, హస్తకళ ఉత్పత్తులు తదితర వస్తువుల విక్రయ స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో వినియోగంలో లేని సమీకృత మార్కెట్ సముదాయాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉపయోగంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ వివరించారు.



## నేర నియంత్రణపై సమీక్ష సమావేశం

**భువనగిరి, జూన్ 12 :**

యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల స్టేషన్ హౌస్ అధికారులతో జరిగిన ఈ సమావేశంలో నమోదైన నేరాలు, దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలు, చట్టం-శాంతిభద్రతల అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలో నమోదైన కేసులు, వాటి విచారణ స్థితి, నేరాల ఛేదనకు తీసుకున్న చర్యలు, పెండింగ్ అంశాలకు సంబంధించిన వివరాలను ఎస్పీకి సమర్పించారు. నేరాల విచారణలో వేగం పెంచడంతో పాటు కేసుల పరిష్కారంలో నాణ్యతను మరింత మెరుగుపరచాలని ఎస్పీ సూచించారు. సీసీటీఎన్ఎస్ (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్) అమలు, డేటా నమోదు, నవీకరణ, వినియోగంపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి పోలీసు స్టేషన్‌లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించి నేరాల పరిశోధనను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆధునిక పోలీసింగ్‌లో డిజిటల్ వ్యవస్థల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలు, పెండింగ్ వారెంట్ల పరిష్కారం, నిందితుల గుర్తింపు, అరెస్టుల ప్రక్రియపై కూడా సమీక్ష నిర్వహించారు.



## జులై నుంచి టాటా కార్ల
# ధరలు పెంపు

**ముంబై, జూన్ 12 :**

దేశీయ ఆటోమొబైల్ రంగ దిగ్గజ సంస్థ టాటా మోటార్స్ తన ప్రయాణికుల వాహనాల ధరలను జులై 1 నుంచి పెంచనున్నట్లు ప్రకటించింది. పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు, ముడి పదార్థాల ధరలు, ద్రవ్యోల్బణ ప్రభావం నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. కంపెనీ ప్రకటన ప్రకారం అన్ని మోడళ్లపై గరిష్ఠంగా 1.5 శాతం వరకు ధరల పెంపు అమలు కానుంది. ఈ పెంపు సాధారణ ఇంధన వాహనాలతో పాటు విద్యుత్ వాహనాలపై కూడా వర్తించనుంది. అయితే అన్ని వాహనాలకు ఒకే స్థాయిలో ధరలు పెరగవని, మోడల్, వేరియంట్‌ను బట్టి పెంపు శాతం మారుతుందని సంస్థ స్పష్టం చేసింది.

ఉత్పత్తి వ్యయాలు గణనీయంగా పెరిగినప్పటికీ వాటిలో ఎక్కువ భాగాన్ని సంస్థ ఇప్పటివరకు భరించిందని టాటా మోటార్స్ తెలిపింది.



## ట్రిలియనీర్‌కు
# చేరువలో మస్క్

**న్యూయార్క్, జూన్ 12 :**

ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా గుర్తింపు పొందిన ఎలాన్ మస్క్ మరో చారిత్రాత్మక మైలురాయికి చేరువలో ఉన్నారు. ఆయన స్థాపించిన అంతరిక్ష పరిశోధనా సంస్థ స్పేస్‌ఎక్స్ భారీ స్థాయిలో వాటాల విక్రయం నిర్వహించడంతో, ప్రపంచంలో తొలి లక్షల కోట్ల డాలర్ల సంపద కలిగిన వ్యక్తిగా అవతరించే అవకాశాలు మరింత బలపడ్డాయి. ఈ వాటాల విక్రయం ద్వారా సంస్థకు భారీ మొత్తంలో నిధులు సమకూరగా, సంస్థ విలువ కూడా అనూహ్యంగా పెరిగింది. ఈ పరిణామంతో ఎలాన్ మస్క్ వ్యక్తిగత ఆస్తుల విలువ మరింత పెరిగినట్లు ఆర్థిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచ కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న ఆయన, ఇప్పుడు లక్షల కోట్ల డాలర్ల సంపద మైలురాయిని చేరుకునేందుకు అత్యంత సమీపంలో నిలిచారు.



## ఐఫోన్‌పై భారీ తగ్గింపు కొనుగోలుదారులకు
# బంపర్ అవకాశం

**హైదరాబాద్, జూన్ 12 :**

ఆపిల్ అత్యాధునిక స్మార్ట్‌ఫోన్‌లలో ఒకటైన ఐఫోన్ 17 ప్రో మాక్స్‌పై ప్రస్తుతం భారీ ధర తగ్గింపు అందుబాటులోకి వచ్చింది. ప్రీమియం ఫీచర్లతో కూడిన ఈ ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌ను ప్రారంభ ధర కంటే తక్కువ ధరకే కొనుగోలు చేసే అవకాశం వినియోగదారులకు లభిస్తోంది. ఇప్పటికే మార్కెట్లో మంచి ఆదరణ పొందిన ఈ ఫోన్‌పై పలు ఆఫర్లు అందుబాటులో ఉండటంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. ఐఫోన్ 17 ప్రో మాక్స్‌లో 6.9 అంగుళాల ప్రోమోషన్ తెరను అందించారు. మెరుగైన వీక్షణ అనుభవం కోసం ప్రతిబింబాలను తగ్గించే ప్రత్యేక పూతను కూడా ఏర్పాటు చేశారు. ఇందులో ఆపిల్ అత్యంత శక్తివంతమైన ప్రాసెసర్‌ను అమర్చగా, వేగవంతమైన పనితీరు, సజావుగా బహుళ కార్యక్రమాల నిర్వహణకు అనుకూలంగా ఉంటుంది. బ్యాటరీ సామర్థ్యాన్ని కూడా గణనీయంగా పెంచినట్లు సంస్థ తెలిపింది. ఒకసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే దీర్ఘకాలిక వీడియో వీక్షణకు అనువుగా ఉంటుందని పేర్కొంది.

# భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు

**హైదరాబాద్, జూన్ 12 :**



గత కొద్దిరోజులుగా స్వల్పంగా తగ్గుముఖం పట్టిన బంగారం, వెండి ధరలు ఈరోజు ఒక్కసారిగా భారీగా పెరిగాయి. నిన్న స్వల్పంగా తగ్గిన ధరలు, ఈరోజు మాత్రం భారీ జంప్ నమోదు చేయడంతో కొనుగో లుదారులకు షాక్ తగిలింది. పెళ్లిళ్లు శుభకార్యాల సీజన్ కొనసాగు తున్న వేళ ఈ పెరుగుదల మార్కెట్‌లో చర్చనీయాం శంగా మారింది. నిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై కేవ లం రూ.10 తగ్గుదల నమోదవగా, ఈరోజు అదే 24 క్యారెట్ల బంగారం ధర ఏకంగా రూ.2,940 పెరిగింది. అలాగే 22 క్యారెట్ల బంగారం ధర రూ.2,700 పెరగగా, 18 క్యారెట్ల బంగారం ధర రూ.2,210 పెరిగింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 10 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,48,580 వద్ద ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,36,200కు చేరుకుంది. 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,11,440గా నమోదైంది. ఇక వెండి ధరలు కూడా బంగారం బాటలోనే భారీ గా పెరిగా యి. 100 గ్రా ముల వెండిపై రూ.500 పెరుగు దల నమోదవగా, కిలో వెండిపై ఏకంగా రూ.5,000 పెరిగింది. దీంతో వెండి కొనుగోలు చేయా లనుకుంటున్న వారికి కూడా అదనపు భారం పడుతోంది. హైదరాబాద్ మార్కెట్‌లో ప్రస్తుతం 100 గ్రాముల వెండి ధర రూ.26,500గా ఉండగా, కిలో వెండి ధర రూ.2,65,000కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్ లో విలువైన లోహాల ధరలు పెరగడం, డాలర్ మారకం విలువల్లో మార్పులు, పెట్టుబడిదారుల కొనుగోళ్లు పెరగడం వంటి కారణాల వల్ల దేశీయ మార్కెట్‌లో కూడా ధరలు ఎగబాకుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

# చమురు రంగంలో భారత్‌కు భారీ బలం

**న్యూఢిల్లీ, జూన్ 12 :**




ఇప్పటి వరకు చమురు అవస రాల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడు తున్న భారత్, ఇప్పుడు ఇంధన భద్రతను మరింత బలోపేతం చేసేదిశగా కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యంగా పశ్చిమా సియా ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొ న్నప్పుడల్లా అంతర్జాతీయ మార్కె ట్‌లో ముడి చమురు ధరలు పెరగడం, దాని ప్రభావం దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలపై పడటం సాధారణంగా కనిపించేది. అయితే భవిష్యత్తులో అలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు భారత్ ముందస్తు వ్యూహాలతో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ప్రముఖ జాతీయ చమురు సంస్థతో కుదిరిన వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఒప్పందం ప్రకారం భారతదేశంలో నిల్వ ఉంచే చము రు పరిమాణా న్ని భారీగా పెంచే చర్య లుచేపడు తున్నారు. ప్రస్తుతందేశం లోని విశాఖపట్నం, మంగళూరు, పడూరు ప్రాంతాల్లో ఉన్న భూగర్భచమురు నిల్వ కేంద్రాల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే ప్రణాళికలు అమల్లోకి రానున్నాయి. ఈ నిల్వ సామర్థ్యం పెరగడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో దేశీయ అవసరాలకు కావాల్సిన చమురును ఉపయోగించుకునే అవకాశం కలుగు తుంది. అంతేకాకుండా అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులను బట్టి నిల్వల్లో ఉన్న చమురును ఇతర దేశాలకు విక్రయించే అవకాశాలు కూడా భారత్‌కు లభించనున్నాయి.



## టెక్నో పోవా 8
# విడుదల

**న్యూఢిల్లీ, జూన్ 12 :**

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ టెక్నో భారత మార్కెట్‌లో తన కొత్త పోవా 8 స్మార్ట్‌ఫోన్‌ను అధికా రికంగా విడుదల చేసింది. గతంలో వచ్చిన పోవా 7కు అప్‌గ్రేడ్ వెర్షన్‌గా తీసుకొచ్చిన ఈ ఫోన్ భారీ బ్యాటరీ, హై రిఫ్రెష్ రేట్ డిస్‌ప్లే, శక్తివంతమైన ప్రాసెసర్‌తో వినియోగ దారు లను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా గేమింగ్, మల్టీటా స్కింగ్‌ను ఇష్టపడే వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని ఈ ఫోన్‌ను రూపొందించినట్లు కంపెనీ తెలిపింది. భారత్‌లో పోవా 8 రెండు వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. 6జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.29,999గా నిర్ణయించగా, 8జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజ్ వేరి యంట్ ధరను రూ.31,999గా ఖరారు చేశారు. ఈ స్మార్ట్‌ఫోన్ 16 బిట్ వైట్, ప్లాస్మా ఆరెంజ్, టెర్మినల్ గ్రీన్ రంగుల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంది. డిస్‌ప్లే విషయానికి వస్తే, పోవా 8లో 6.76 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ ఐపీఎస్ డిస్ ప్లేను అందించారు. 1080 ఐ 2344 పిక్సెల్ రిజల్యూషన్‌తో పాటు 144 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌ను కలిగి ఉండటం వల్ల వీడియోలు, గేమ్స్ మరింత స్మూత్‌గా కనిపిస్తాయి. 1500 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 91.29 శాతం స్క్రీన్ టు బాడీ రేషియో వంటి ఫీచర్లు కూడా ఈ ఫోన్‌కు అదనపు ఆకర్షణగా నిలుస్తున్నాయి.

## ఈఎంఐ సౌకర్యం జాగ్రత్తగా లేకపోతే
# అదనపు భారం

**న్యూఢిల్లీ, జూన్ 12 :**

ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులు, క్రెడిట్ కార్డుల వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో చాలా మంది తమ ఖర్చులను క్రెడిట్ కార్డుల ద్వారా నిర్వహి స్తున్నారు. అయితే నెలాఖరులో వచ్చే భారీ బిల్లును ఒకేసారి చెల్లించలేని పరిస్థితుల్లో దానిని నెలవారీ వాయిదాలుగా మార్చుకోవడం సాధారణంగా మారింది. పైకి చూస్తే ఈ విధానం సౌకర్యవంతంగా కనిపించినప్పటికీ, దీని వెనుక వినియోగదారులపై పడే అదనపు ఆర్థిక భారం గురించి చాలా మందికి పూర్తి అవగాహన ఉండదు. క్రెడిట్ కార్డు బిల్లును వాయిదాల పద్ధతిలోకి మార్చిన వెంటనే బ్యాంకులు ప్రాసెసింగ్ రుసుములు వసూలు చేస్తాయి. అంతేకాకుండా సాధారణ రుణాలతో పోలిస్తే ఈ వాయిదాలపై విధించే వడ్డీ రేట్లు ఎక్కువగా ఉంటాయి. ప్రతి నెల చెల్లించే వడ్డీపై పన్ను కూడా అదనంగా పడుతుంది. దీంతో మొదట చిన్న మొత్తాలుగా కనిపించే నెలవారీ చెల్లింపులు చివరకు పెద్ద మొత్తంగా మారే పరిస్థితి ఏర్పడుతుంది. ఒకేసారి చెల్లించాల్సిన బిల్లును ఆరు నెలలు లేదా ఏడాది కాలానికి వాయిదాలుగా మార్చుకున్నప్పుడు అసలు బకాయితో పాటు వడ్డీ, సేవా రుసుములు, పన్నులు కలిసి వినియోగదారుడు చెల్లించాల్సిన మొత్తం గణనీయంగా పెరుగుతుంది. ఫలితంగా కొనుగోలు చేసిన వస్తువు లేదా సేవ అసలు విలువ కంటే చాలా ఎక్కువ ఖర్చవుతుంది.




# స్టాక్ మార్కెట్లలో భారీ జోష్

**ముంబై, జూన్ 12 :**

దేశీయ స్టాక్ మార్కెట్లు నేడు భారీ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, దేశీయ ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో మార్కెట్లు రికార్డు స్థాయిలో పుంజుకున్నాయి. ఉదయం ప్రారంభమైన కొనుగోళ్ల జోరు రోజంతా కొనసాగడంతో కీలక సూచీలు గరిష్ఠ స్థాయిల వద్ద ముగిశాయి. ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,693.95 పాయింట్లు ఎగబాకి భారీ లాభంతో ముగిసింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 461.30 పాయింట్లు పెరిగి కొత్త గరిష్ఠాల సమీపంలో స్థిరపడింది. ఈ పెరుగుదలతో పెట్టుబడిదారుల సంపద లక్షల కోట్ల రూపాయల మేర పెరిగినట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం నియంత్రణలోకి వస్తోందన్న సంకేతాలు ప్రపంచ మార్కెట్లకు ఊరటనిచ్చాయి. అక్కడ వడ్డీ రేట్ల తగ్గింపుపై ఆశలు పెరగడంతో అంతర్జాతీయ



మార్కెట్లలో సానుకూల వాతావరణం నెలకొంది. అదే ప్రభావం భారత మార్కెట్లపై కూడా కనిపించింది. గత కొన్ని రోజులుగా ఒత్తిడిని ఎదుర్కొన్న సమాచార సాంకేతిక, బ్యాంకింగ్ రంగాల షేర్లు నేడు బలంగా పుంజుకున్నాయి. ప్రముఖ సంస్థల షేర్లలో భారీ కొనుగోళ్లు నమోదవడంతో మార్కెట్‌కు బలమైన మద్దతు లభించింది. ముఖ్యంగా బ్యాంకింగ్, సమాచార సాంకేతిక, ఆర్థిక సేవల రంగాలు మార్కెట్ ర్యాలీకి ప్రధాన కారణంగా నిలిచాయి.



## జీడీపీ గణాంకాలపై
# రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ, జూన్ 12 :**

భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి గణాంకాలపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ సందేహాలు వ్యక్తం చేశారు. అధికారిక గణాంకాల ప్రకారం దేశ జీడీపీ వృద్ధి రేటు 7 శాతానికి పైగా నమోదవుతున్నప్పటికీ, అదే స్థాయిలో కార్పొరేట్ పెట్టుబడులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) కనిపించడం లేదని ఆయన పేర్కొన్నారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన రఘురామ్ రాజన్, ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థలో కనిపిస్తున్న కొన్ని అంశాలు పరస్పరం పొంతన లేకుండా ఉన్నాయని వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వృద్ధి నిజంగా అంత వేగంగా సాగుతున్నట్లయితే, పరిశ్రమలు, కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుందని, కానీ వాస్తవ పరిస్థితుల్లో అలాంటి ధోరణి కనిపించడం లేదని అన్నారు. "ఆర్థిక వ్యవస్థ ఇంత వేగంగా అభివృద్ధి చెందుతుంటే పెట్టుబడులు కూడా అదే స్థాయిలో పెరగాలి. కానీ అలాంటి సంకేతాలు కనిపించడం లేదు. అందుకే ఆర్థిక వ్యవస్థలో ఏదో తేడా ఉన్నట్లు అనిపిస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. కార్పొరేట్ పెట్టుబడుల మందగమనం గత పదేళ్లుగా కొనసాగుతున్న ఒక పెద్ద ప్రశ్నగా మిగిలిపోయిందని రాజన్ తెలిపారు. గతంలో కూడా ఇదే అంశంపై చర్చ జరిగిందని, ఇప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదన్నారు. "గణాంకాల్లో కనిపిస్తున్న ఆర్థిక వృద్ధి కంటే వాస్తవ వృద్ధి కొంత నెమ్మదిగా ఉండే అవకాశం ఉందేమో" అని ఆయన అభిప్రాయపడ్డారు.



## చైనా ఆంక్షలతో మిర్చి
# ఎగుమతులకు దెబ్బ

**న్యూఢిల్లీ, జూన్ 12 :**

భారత్ నుంచి చైనాకు ఎగుమతి అవుతున్న ఎండు మిర్చిపై చైనా ప్రభుత్వం తాజాగా ఆంక్షలు విధించినట్లు సమాచారం. మిర్చిలో అనుమతించిన స్థాయికి మించి హానికర రసాయన అవశేషాలు ఉన్నాయని పేర్కొంటూ చైనా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో భారత ఎగుమతిదారులు, మిర్చి రైతుల్లో ఆందోళన నెలకొంది. చైనా అధికారుల ప్రకారం మిర్చిలో మిథామిడోపాస్ అనే రసాయన అవశేషాలు గుర్తించినట్లు వెల్లడించారు. ఈ రసాయనం మానవ ఆరోగ్యానికి హానికరమని, ముఖ్యంగా నాడీ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. ఇదే కారణంతో భారత ఎండు మిర్చి దిగుమతులపై తాత్కాలిక ఆంక్షలు అమలు చేస్తున్నట్లు సమాచారం.గత ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి చైనాకు సుమారు 2.36 లక్షల టన్నుల ఎండు మిర్చి ఎగుమతి అయింది. మిర్చి ఎగుమతుల్లో చైనా కీలక మార్కెట్‌గా ఉండటంతో తాజా నిర్ణయం రైతులు, వ్యాపారులపై ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. ఎగుమతులు తగ్గితే దేశీయ మార్కెట్లో సరఫరా పెరిగి ధరలు పడిపోయే ప్రమాదం ఉందని వ్యాపార వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రపంచ మార్కెట్లో భారతీయ ఎండు మిర్చికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో పండించే మిర్చికి విదేశీ మార్కెట్లలో మంచి డిమాండ్ ఉంటుంది. అయితే దిగుమతి దేశాలు విధించే నాణ్యతా ప్రమాణాలు కఠినంగా ఉండటంతో రైతులు, ఎగుమతిదారులు మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

# ప్రపంచకప్ ఆరంభ మ్యాచ్‌లో మెక్సికో విజయం

**మెక్సికో సిటీ, జూన్ 12 :**

ఫుట్‌బాల్ ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో ఆతిథ్య దేశం మెక్సికో విజయంతో శుభారంభం చేసింది. గ్రూప్-ఏలో భాగంగా జరిగిన పోరులో మెక్సికో జట్టు దక్షిణాఫ్రికాపై 2-0 గోల్స్ తేడాతో గెలుపొందింది. అయితే ఈ మ్యాచ్‌లో ముగ్గురు ఆటగాళ్లకు ఎర్ర కార్డులు జారీ కావడం ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్‌ను నిర్వహించిన బ్రెజిల్‌కు చెందిన న్యాయనిర్ణేత విల్టన్ సంపాయో కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. దక్షిణాఫ్రికా ఆటగాళ్లు వై. సిథోల్, టీ. జ్వానేలతో పాటు మెక్సికో ఆటగాడు సీ. మోంటిస్‌కు ఎర్ర కార్డులు చూపించారు. దీంతో ముగ్గురు ఆటగాళ్లు మ్యాచ్ మధ్యలోనే మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ఆట ప్రారంభమైన తొమ్మిదో నిమిషంలోనే మెక్సికో ఆటగాడు జే. క్విన్నోస్ తొలి గోల్ నమోదు చేసి జట్టుకు ఆధిక్యం అందించాడు. అనంతరం రెండో అర్ధభాగంలో 67వ నిమిషంలో ఆర్. జిమినేజ్ మరో గోల్ సాధించి మెక్సికో ఆధిక్యాన్ని 2-0కు పెంచాడు. గోల్స్ కోసం దక్షిణాఫ్రికా తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం దక్కలేదు. ఎర్ర కార్డుల కారణంగా ఒక దశలో కేవలం తొమ్మిది మంది ఆటగాళ్లతోనే ఆ జట్టు మ్యాచ్ కొనసాగించాల్సి వచ్చింది. గతంలో ఖతార్‌లో జరిగిన 2022 ప్రపంచకప్ మొత్తం టోర్నీలో కేవలం నలుగురు ఆటగాళ్లకే ఎర్ర కార్డులు జారీ చేయగా, ఈసారి టోర్నీ తొలి మ్యాచ్‌లోనే ముగ్గురు ఆటగాళ్లకు ఎర్ర కార్డులు ఇవ్వడం విశేషంగా మారింది. మెక్సికో మూడోసారి ప్రపంచకప్‌కు ఆతి థ్యం ఇస్తోంది. గతంలో 1970, 1986 సంవత్సరాల్లో కూడా ఈ దేశమే టోర్నీని



నిర్వ హించింది. ఈసారి కూడా మెక్సికో సిటీలోని ప్రసిద్ధ అజ్‌టెకా స్టేడియంలోనే ప్రారంభ మ్యాచ్ జరిగింది. ప్రారం భోత్సవ వేడుకల్లో ప్రముఖ గాయని షకీరా తన ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. రంగురంగుల కార్య క్రమాలతో మెక్సికోలో పండుగ వాతావరణం నెలకొంది.

# వన్డే ప్రపంచకప్ షెడ్యూల్ ఖరారు..

**14 జట్లతో మెగా సమరం**

**హైదరాబాద్, జూన్ 12 :**




ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 2027 పురుషుల వన్డే ప్రపంచకప్‌కు సంబంధించిన కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. ప్రతిష్ఠాత్మక టోర్నీ అక్టోబర్ 4 నుంచి నవంబర్ 21 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఈ మెగా టోర్నీకి ఆతిథ్యం ఇవ్వనున్నాయి. 2003 తర్వాత మరోసారి ఆఫ్రికా ఖండంలో వన్డే ప్రపంచకప్ జరగనుండటం విశేషం. మొత్తం 54 మ్యాచ్‌లు నిర్వహించనున్న ఈ టోర్నీలో అత్యధిక పోటీలు దక్షిణాఫ్రికాలోనే జరగనున్నాయి. దాదాపు 41 మ్యాచ్‌లకు దక్షిణాఫ్రికా వేదిక కానుండగా, జింబాబ్వేలో 8 నుంచి 10 మ్యాచ్‌లు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. నమీబియా మూడు మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనుంది. జింబాబ్వేలోని విక్టోరియా ఫాల్స్ ప్రాంతంలో కొత్త అంతర్జాతీయ స్థాయి స్టేడియం నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రపంచకప్‌కు ముందే ఈ వేదిక సిద్ధం చేయాలని నిర్వాహకులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈసారి ప్రపంచకప్‌లో పాత ఫార్మాట్‌ను తిరిగి ప్రవేశపెడుతున్నారు. గత రెండు ఎడిషన్‌లలో 10 జట్లు మాత్రమే పాల్గొనగా, 2027 టోర్నీలో 14 జట్లు బరిలోకి దిగను న్నాయి. ఏడుజట్ల చొప్పున రెండు గ్రూపులుగా విభజించి లీగ్‌దశ నిర్వహించనున్నారు. ప్రతి గ్రూప్ నుంచి తొలి మూడు స్థానాల్లో నిలి చిన జట్లు 'సూపర్ సిక్స్' దశకు అర్హత సాధిస్తాయి. అక్కడి నుంచి అత్యుత్తమ ప్రదర్శన చేసిన జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకుంటాయి. దీం తో టోర్నీ మరింత పోటీభరి తంగా మార నుంది. ఆతిథ్య దేశా లైన దక్షిణా ఫ్రికా, జింబాబ్వే లకు నేరుగా అర్హత లభించనుండగా, నమీబియా మా త్రం అర్హత పోటీల ద్వారా ప్రపంచకప్‌లో చోటు సంపాదించుకోవాల్సి ఉంటుంది. భవిష్యత్ అంతర్జాతీయ క్రికెట్ పర్యటనల ప్రణాళికలో భాగంగా జరగనున్న తొలి ప్రధాన టోర్నీ ఇదే. ప్రపంచకప్ షెడ్యూల్‌కు సంబంధించి తుది ఆమోదం త్వరలో జరగనున్న అంతర్జాతీయ క్రికెట్ మండలి వార్షిక సమావేశంలో లభించనుంది. అదే సమావేశంలో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ నిర్వహణ విధానంలో మార్పులు, మరిన్ని దేశాలకు అవకాశాల కల్పన వంటి అంశాలపై కూడా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉ ంది. 14 జట్ల భాగస్వామ్యంతో, పాత ఫార్మాట్ పునరాగమనంతో 2027 ప్రపంచకప్ మరింత ఉత్కంఠభరితంగా సాగనుందని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# వైభవ్ అంతర్జాతీయ అరంగేట్రానికి అనిశ్చితి

**హైదరాబాద్, జూన్ 12 :**



చిన్న వయసులోనే తన విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత క్రికెట్‌లో సంచలనం సృష్టించిన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ అరంగేట్రంపై అనిశ్చితి నెలకొం ది. ఐర్లాండ్‌లో జరుగాల్సిన టీ20 సిరీస్‌కు అక్కడి ఉద్రిక్త పరిస్థితులు అడ్డంకిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. జూన్ 26, 28 తేదీల్లో ఐర్లాండ్‌లోని బెల్‌ఫాస్ట్‌లో భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య టీ20 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. అయితే ఇటీవల అక్కడ చెలరేగిన హింసాత్మక అల్లర్లు, వలస వ్యతిరేక నిరసనల కారణంగా భద్రతా పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి. దీంతో ఈ సిరీస్ నిర్వహణపై సందిగ్ధత నెలకొంది. ఇప్పటికే లిస్‌బర్న్‌లో నిర్వహించాల్సిన అంతర్ ప్రావిన్షియల్ టీ20 పోటీలను రద్దు చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా పలు దేశీయ టోర్నీల షెడ్యూల్‌లను కూడా సమీక్షిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ కెరీర్‌లో తొలి మ్యాచ్ ఆడే అవకాశం వాయిదా పడే పరిస్థితి ఏర్పడింది. భారత టీ20 జట్టులో స్థానం సంపాదించడం ద్వారా అత్యంత పిన్న వయసులో ఆ ఘనత సాధించిన ఆటగాళ్ల జాబితాలో చోటు దక్కించుకున్న వైభవ్ ప్రస్తుతం శ్రీలంకలో జరుగుతున్న ముక్కోణపు సిరీస్‌లో 'ఇండియా-ఏ' జట్టు తరఫున ఆడుతున్నాడు. అతని అంతర్జాతీయ అరంగేట్రంపై అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఐర్లాండ్ క్రికెట్ బోర్డు విడుదల చేసిన ప్రకటనలో ఆటగాళ్లు, కోచ్‌లు, మ్యాచ్ అధికారులు, ప్రేక్షకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, వచ్చే కొన్ని రోజుల్లో తుది నిర్ణయం వెల్లడిస్తామని పేర్కొంది. ఇదే సమయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా పరిస్థితులను నిశితంగా గమ నిస్తోంది. బెల్‌ఫాస్ట్‌లో భద్రతా పరిస్థితులు మెరుగు పడకపోతే మ్యాచ్‌లను మరో నగరానికి తరలించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అన్ని అనుకూలంగా ఉంటే వైభవ్ సూర్యవంశీ అంత ర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టేందుకు మార్గం సుగమం కానుంది. లేదంటే అతని అరంగేట్రం కోసం అభిమానులు మరికొంత కాలం వేచి చూడాల్సి రావచ్చు.

## ప్రపంచకప్ విజయానికి రోహిత్, కోహ్లీ కీలకం

# ఇర్ఫాన్ పఠాన్

**హైదరాబాద్, జూన్ 12 :**



దక్షిణాఫ్రికాలో జరగనున్న వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు టైటిల్ సాధించాలంటే సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల అనుభవం అత్యంత కీలకమని మాజీ భారత ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డారు. ఆఫ్ఘనిస్థాన్‌తో జరగనున్న తొలి వన్డేకు ముందు మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లు జట్టుకు బలమైన ఆధారంగా నిలుస్తారని పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా పిచ్‌లు వేగం, బౌన్స్‌కు అనుకూలంగా ఉంటాయని గుర్తు చేసిన పఠాన్, అలాంటి పరిస్థితుల్లో రోహిత్ శర్మ ఆడే పుల్ షాట్లు భారత జట్టుకు పెద్ద ఆయుధంగా మారతాయని తెలిపారు. షార్ట్ పిచ్ బంతులను సమర్థంగా ఎదుర్కొంటూ ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి తీసుకురాగల సామర్థ్యం రోహిత్‌కు ఉందని ఆయన వివరించారు. మ్యాచ్ ఆరంభంలోనే దూకుడైన బ్యాటింగ్‌తో జట్టుకు బలమైన పునాది వేయగలడని అన్నారు. విరాట్ కోహ్లీ గురించి మాట్లాడిన పఠాన్, వన్డే క్రికెట్‌లో అతని నిలకడకు సాటిలేదని కొనియాడారు. ప్రారంభంలో వికెట్లు కోల్పోయిన పరిస్థితుల్లో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దగల అరుదైన బ్యాటర్ కోహ్లీ అని చెప్పారు. ముఖ్యంగా లక్ష్య ఛేదనలో అతని రికార్డు అసాధారణమని, ఒత్తిడి పరిస్థి తుల్లో కూడా ప్రశాంతంగా ఆడుతూ జట్టు ను విజయతీ రాలకు చేర్చగ లడని పేర్కొన్నా రు. ప్రపంచ కప్ వంటి మెగా టోర్నీల్లో కోహ్లీ అనుభవం భారత జట్టుకు ఎంతో ఉప యోగప డుతుందని అభిప్రా యపడ్డా రు. వికెట్ కీపర్ బ్యాటర్ల ఎంపికపై కూడా పఠాన్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కేఎల్ రాహుల్‌ను ప్రధాన వికెట్ కీపర్‌గా కొనసాగించాలని సూచించారు. ఐదో లేదా ఆరో స్థానంలో రాహుల్ బ్యాటింగ్ చేయడం జట్టుకు సమతుల్యతను తీసుకువస్తుందని అన్నారు. బ్యాకప్ కీపర్‌గా ఇషాన్ కిషన్ మంచి ఎంపిక అని, వేగవంతమైన బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో అతనికి మంచి అనుభవం ఉందని చెప్పారు. అదే సమయంలో సంజూ శాంసన్‌కు కూడా అవకాశాలు ఇవ్వాలని పఠాన్ అభిప్రాయపడ్డారు. తనకు వచ్చిన అవకాశాలను సద్విని యోగం చేసుకుంటూ నిలకడగా రాణిస్తున్న సంజూను ఎంపికదారులు పరిగ ణనలోకి తీసుకోవాలని సూచించారు. మొత్తంగా చూస్తే, రోహిత్ శర్మ అందించే దూకుడైన ఆరం భం, విరాట్ కోహ్లీ అందించే స్థిరత్వం, మధ్య వరుసలో సరైన సమతుల్యతే ప్రపంచకప్ లో భారత జట్టు విజయావకాశాలను పెంచుతాయని ఇర్ఫాన్ పఠాన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# 90 నిమిషాల్లో 30 కోట్లు రొనాల్డో సంపాదన ఆశ్చర్యం

**న్యూఢిల్లీ, జూన్ 12 :**



ప్రపంచ ఫుట్‌బాల్‌లో అత్యంత విజయవంతమైన ఆట గాళ్లలో ఒకరిగా నిలిచిన క్రిస్టియానో రొనాల్డో సంపాదన మరో సారి చర్చనీయాంశంగా మారింది. మైదానంలో కేవలం ఒక మ్యాచ్ ఆడినందుకే ఆయన అందుకునే పారితోషికం కోట్ల రూపాయల్లో ఉండటం ప్రపంచవ్యాప్తంగా అభిమాను లను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రస్తుతం సౌదీ అరేబియాకు చెందిన అల్ నసర్ క్లబ్ తరఫున ఆడుతున్న రొనాల్డో వార్షిక ఆదాయం సుమారు 1,700 కోట్ల రూపాయలకు పైగా ఉందని అంచనా. క్లబ్, జాతీయ జట్టు తరఫున ఒక సీజన్‌లో ఆయన సగటున 55 మ్యాచ్‌లు ఆడుతారని లెక్కిస్తే, ఒక్క మ్యాచ్‌కు దాదాపు 30 కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది. అంటే కేవలం 90 నిమిషాల ఆటతోనే రొనాల్డో సంపాదించే మొత్తం, సాధారణ ఉద్యోగి జీవితకాల సంపాదన కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా ఉంటుంది. ఏడాదికి 12 లక్షల రూపాయల జీతం పొందే ఒక భారతీయ ఉద్యోగి, రొనాల్డో ఒక్క మ్యాచ్ ద్వారా సంపాదించే 30 కోట్ల రూపాయలను కూడబెట్టాలంటే దాదాపు 2,500 సంవ త్సరాలు పనిచేయాల్సి ఉంటుంది. రొనాల్డో సంపద కేవలం జీతానికే పరిమితం కాదు. ఫుట్‌బాల్ కెరీర్‌లో సాధించిన విజయాలు, ప్రకటన ఒప్పందాలు, వ్యాపార పెట్టుబడులు, వ్యక్తిగత బ్రాండ్ విలువ, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఆదాయం ఆయన ఆస్తులను మరింత పెంచాయి. ప్రస్తుతం రొనాల్డో నికర ఆస్తి విలువ సుమారు 10,000 కోట్ల రూపాయలకు పైగా ఉందని అంతర్జాతీయ ఆర్థిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ మొత్తాన్ని ఒక సాధారణ ఉద్యోగి సంపాదించాలంటే దాదాపు 83 వేల సంవత్సరాలకు పైగా పనిచేయాల్సి వస్తుంది. అంటే వేల తరాల ఉద్యోగ జీవితాలు కలిపినా ఆ స్థాయి సంపదను అందుకోవడం అసాధ్యమే. రెండు దశాబ్దాలకు పైగా ప్రపంచ ఫుట్‌బాల్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న రొనాల్డో, ఆటతో పాటు తన వ్యక్తిగత బ్రాండ్‌ను కూడా విజయవంతంగా మలచుకున్నారు.



## చెక్ రిపబ్లిక్‌కు షాక్ దక్షిణ కొరియా

# అద్భుత విజయం

**మెక్సికో సిటీ, జూన్ 12 :**

ఫిఫా ప్రపంచకప్ గ్రూప్-ఏలో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో దక్షిణ కొరియా సంచలన విజయాన్ని నమోదు చేసింది. బలమైన చెక్ రిపబ్లిక్ జట్టును 2-1 గోల్స్ తేడాతో ఓడించి కీలక మూడు పాయింట్లు సొంతం చేసుకుంది. మ్యాచ్ ఆరంభం నుంచి ఇరు జట్లు సమానంగా పోరాడాయి. తొలి అర్ధభాగంలో రెండు జట్లు గోల్ చేసే అవకాశాలు సృష్టించినప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయాయి. దీంతో తొలి అర్ధభాగం గోల్స్ లేకుండానే ముగిసింది. రెండో అర్ధభాగం ప్రారంభమైన కొద్దిసేపటికే చెక్ రిపబ్లిక్ ఆధిక్యంలోకి వెళ్లింది. ఆట 59వ నిమిషంలో ఎల్. క్రెజ్‌సీ గోల్ చేసి తన జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. దీంతో మ్యాచ్‌పై చెక్ రిపబ్లిక్ పట్టు సాధించినట్లే కనిపించింది. అయితే వెనుకబడిన దక్షిణ కొరియా ఏమాత్రం నిరాశ చెందకుండా దూకుడుగా ఆడింది. ఆట 67వ నిమిషంలో హవాంగ్ ఇన్ బియోమ్ అద్భుత గోల్ చేసి స్కోరును సమం చేశాడు. ఆ తర్వాత మరింత ఆత్మవిశ్వాసంతో ఆడిన దక్షిణ కొరియా జట్టు 80వ నిమిషంలో ఓహ్ హేయన్ గ్యూ ద్వారా మరో గోల్ నమోదు చేసింది. ఈ గోల్‌తో దక్షిణ కొరియా 2-1 ఆధిక్యంలోకి వెళ్లగా, మిగిలిన సమయంలో చెక్ రిపబ్లిక్ సమం చేసేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించ లేదు. చివరకు దక్షిణ కొరియా కీలక విజయాన్ని ఖాతాలో వేసుకుంది.



## భారత షూటింగ్‌కు తీరని లోటు

# జస్పాల్ రాణా కన్నుమూత

**న్యూఢిల్లీ, జూన్ 12 :**

భారత షూటింగ్ క్రీడా రంగంలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖ షూటర్, కోచ్ జస్పాల్ రాణా కన్నుమూశారు. ఆయన వయసు 49 సంవత్సరాలు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ఎన్నో విజయాలు అందించిన ఆయన, అనంతరం కోచ్‌గా మారి కొత్త తరం షూటర్లను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన మరణ వార్త భారత క్రీడా రంగాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఇటీవల జర్మనీలోని మ్యూనిక్‌లో జరిగిన అంతర్జాతీయ షూటింగ్ పోటీలకు హాజరైన జస్పాల్ రాణా అక్కడ అస్వస్థతకు గురైనట్లు సమాచారం. అనంతరం స్వదేశానికి తిరిగి వస్తున్న సమయంలో ఆయన ఆరోగ్యం మరింత విషమించింది. ఢిల్లీ చేరుకున్న వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ వైద్యుల ప్రయత్నాలు ఫలించలేదు. ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సహా అనేక అంతర్జాతీయ విజయాలను తన ఖాతాలో వేసుకున్న జస్పాల్ రాణా, భారత షూటింగ్ చరిత్రలో అత్యుత్తమ పిస్తోల్ షూటర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు. క్రీడాకారుడిగా విజయవంతమైన ప్రయాణం అనంతరం కోచ్‌గా మారిన ఆయన యువ ప్రతిభను వెలికితీయడంలో విశేష కృషి చేశారు. జాతీయ జూనియర్ పిస్తోల్ జట్టుకు కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన, సౌరభ్ చౌదరీ, అనీష్ భన్వాలా, చింకీ యాదవ్ వంటి ప్రతిభావంతులైన షూటర్లను తీర్చిదిద్దారు. అంతేకాకుండా ఒలింపిక్ పతక విజేత మనూ భాకర్ ఎదుగుదలలో కూడా ఆయన పాత్ర ఎంతో కీలకమైంది. ఒత్తిడిని అధిగమించి అత్యుత్తమ ప్రదర్శన ఎలా చేయాలో నేర్పిన గురువుగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. పారిస్ ఒలింపిక్స్‌లో మనూ భాకర్ సాధించిన విజయాల వెనుక జస్పాల్ రాణా అందించిన శిక్షణ ప్రధాన కారణంగా క్రీడా వర్గాలు భావిస్తాయి. షూటింగ్‌లో సాంకేతిక నైపుణ్యాలతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో ఆయనకు ప్రత్యేక ప్రతిభ ఉండేది. భారత షూటింగ్ అభివృద్ధికి చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2020లో ఆయనకు ద్రోణాచార్య పురస్కారాన్ని ప్రదానం చేసింది. క్రీడాకారుడిగా, కోచ్‌గా రెండు రంగాల్లోనూ చెరగని ముద్ర వేసిన జస్పాల్ రాణా భారత షూటింగ్‌కు మార్గదర్శిగా నిలిచారు. ఆయన మరణంతో భారత క్రీడా రంగం ఒక గొప్ప గురువును కోల్పోయింది. ఎన్నో తరాల షూటర్లకు స్ఫూర్తిగా నిలిచిన జస్పాల్ రాణా సేవలు భారత క్రీడా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

# జైలర్ 2లో హృతిక్ కామియో

**చెన్నై, జూన్ 12 :**
సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ పాన్-ఇండియా యాక్షన్ చిత్రం 'జైలర్ 2'పై మరో ఆసక్తికర ప్రచారం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ రూపొందిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ ప్రత్యేక పాత్రలో కనిపించ నున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్ అతిథి పాత్ర పోషించనున్నారనే ప్రచారం జరిగినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం హృతిక్ రోషన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ వార్త నిజమైతే రజనీకాంత్, హృతిక్ రోషన్ దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత మళ్లీ ఒకే తెరపై కనిపించనున్నారనే ఆసక్తి నెలకొంది. గతంలో 1986లో విడుదలైన 'భగవాన్ దాదా' చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించారు. ఆ తర్వాత మళ్లీ ఈ కలయిక జరగలేదు. సినీ వర్గాల సమాచారం ప్రకారం హృతిక్‌కు సంబంధించిన కీలక సన్నివేశాలను జూన్ 22, 23 తేదీల్లో చెన్నైలో ప్రత్యేకంగా నిర్మించిన సెట్స్‌లో చిత్రీకరించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ వార్తతోనే 'జైలర్ 2'పై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.



# యవ్వన రహస్యం చెప్పిన త్రిష

**చెన్నై, జూన్ 12 :**
దక్షిణాది సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాలకుపైగా విజయవంతమైన ప్రయాణం కొనసాగిస్తున్న స్టార్ నటి త్రిష కృష్ణన్ గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, కెరీర్, ఇష్టాలు, అలవాట్లు, ఫిట్‌నెస్ రహస్యాల గురించి అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. నటిగా ఉండటంలో అత్యుత్తమ విషయం ప్రేక్షకుల ప్రేమ, అభిమానమని చెప్పిన ఆమె.. తన గురించి నిజం కాని కథనాలు ప్రచారంలోకి రావడం మాత్రం బాధ కలిగిస్తుందని తెలిపారు. తనకు పుస్తకాలు చదవడం అంటే ఎంతో ఇష్టమని, ప్రయాణాల్లో కూడా పుస్తకం తప్పనిసరిగా వెంట తీసుకెళ్తానని చెప్పారు. జీవితంలో ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకాలుగా 'తన ఫెరారీని అమ్ముకున్న సన్యాసి', 'రసవాది', 'డ్రాగన్ పచ్చబొట్టు ఉన్న యువతి' పుస్తకాలను సూచించారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన ఓ ప్రముఖ కల్పిత కథా ధారావాహికలోని ఖలీసీ పాత్ర తనకు ఎంతో ఇష్టమని, అవకాశం వస్తే అలాంటి పాత్రలో నటించాలని ఉందన్నారు. తన తొలి భారీ విజయాల్లో ఒకటైన 'సామీ' చిత్రం విడుదలైన సందర్భాన్ని జీవితాంతం గుర్తుంచుకోవాలని కోరుకుంటానని తెలిపారు. సినీ పరిశ్రమలో తన ప్రయాణం ఎంతో ప్రత్యేకమైందని, ఇప్పటికీ నటన పట్ల అదే మక్కువ, అదే ఆసక్తి కొనసాగుతోందని చెప్పారు.





## తెలుగు ప్రేక్షకుల ప్రేమ మరువలేను

# శ్రీదేవి విజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 12 :**
నటి శ్రీదేవి విజయ్ కుమార్ తన సినీ ప్రయాణం, వ్యక్తిగత జీవితం, అభిమాన నటుడు, భవిష్యత్ లక్ష్యాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, తనకు సినీ పరిశ్రమతో ఉన్న అనుబంధం జీవితాంతం కొనసాగుతుందని తెలిపారు. తన సన్నిహిత స్నేహితురాలు స్నేహతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, 'ప్రియమైన నీకు' సినిమా సమయంలోనే తమ స్నేహం బలపడిందని చెప్పారు. ఆ సినిమా నుంచి రెండు కుటుంబాలు ఎంతో సన్నిహితంగా మారాయని, ఇప్పటికీ ప్రతి ప్రత్యేక సందర్భాన్ని కలిసి జరుపుకుంటామని వెల్లడించారు. స్నేహ ఎంతో నిష్కపటమైన వ్యక్తి అని, పరిశ్రమలో అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని ఆమె ప్రశంసించారు. అభిమాన హీరో గురించి ప్రశ్నించగా, ప్రస్తుతం తనకు విజయ్ దేవరకొండ అంటే చాలా ఇష్టమని తెలిపారు. కాలానుగుణంగా అభిమాన నటులు మారుతుంటారని, కానీ ప్రస్తుతం విజయ్ దేవరకొండ నటన తనను ఆకట్టుకుంటోందన్నారు. తాను ఎప్పటికీ సినిమాలకు దూరం కాబోనని, నటన తన జీవితంలో విడదీయరాని భాగమని పేర్కొన్నారు. తెలుగు ప్రేక్షకుల ప్రేమ, ఆదరణ గురించి మాట్లాడిన శ్రీదేవి భావోద్వేగానికి గురయ్యారు. తన తొలి చిత్రం ఈశ్వర్ నుంచి ఇప్పటి వరకు ప్రేక్షకులు చూపుతున్న అభిమానాన్ని ఎప్పటికీ మరచిపోలేనన్నారు. తెలుగు ప్రేక్షకులు కళాకారులను ఎంతో గౌరవిస్తారని, వారికి అందించే ప్రేమ ఇతర భాషల ప్రేక్షకులతో పోలిస్తే ప్రత్యేకమని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమలో ఇన్నేళ్లు కొనసాగడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో విభిన్నమైన, సవాళ్లతో కూడిన పాత్రలు చేయాలని ఉందని శ్రీదేవి వెల్లడించారు. దర్శకుడి ఆలోచనలను తెరపై సమర్థంగా ఆవిష్కరించే నటిగా గుర్తింపు పొందాలనేది తన లక్ష్యమన్నారు. అయితే తన వ్యక్తిత్వానికి, పరిమితులకు అనుగుణంగా ఉండే పాత్రలనే ఎంపిక చేసుకుంటానని స్పష్టం చేశారు. అసౌకర్యంగా అని పించే పాత్రలకు దూరంగా ఉంటానని తెలిపారు. రీఎంట్రీ తర్వాత మంచి కథలు, బలమైన పాత్రల కోసం ఎదురు చూ స్తున్న శ్రీదేవి విజయ్ కుమార్, ప్రేక్షకుల ఆదరణతో మరో సా రి తెరపై మెరవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.




## పెద్దిలో జాన్వీ పాత్రపై చర్చపారితోషికం కూడా

# హాట్ టాపిక్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. గ్రామీణ క్రీడల నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా లో రామ్ చరణ్ నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. అయితే సినిమా విజయంతో పాటు హీరోయిన్ జాన్వీ కపూర్ పోషించిన పాత్రపై సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో విస్తృత చర్చ సాగుతోం ది. సినిమా కథ మొత్తం ప్రధానంగా హీరో పాత్ర చుట్టూనే తిరగడంతో జాన్వీ పాత్రకు ఆశించిన స్థాయిలో ప్రాధాన్యం దక్కలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాత్ర కు తగిన భావోద్వేగ బలం లేకపోవడం, కథా ప్రవాహంలో ఆమె పాత్ర ప్రభావం తక్కువగా కనిపించడం వంటి అంశాలపై ప్రేక్షకులు స్పందిస్తున్నారు. కొందరు విశ్లేషకులు అయితే ఆ పాత్రను కేవలం వాణిజ్య అవసరాల కోసమే చేర్చినట్టుగా అనిపిం చిందని వ్యాఖ్యానిస్తున్నారు. సినిమా విడు దల అనంతరం జరిగిన ప్రచార కార్యక్రమాల్లో కూడా జాన్వీ పెద్దగా కనిపించక పోవడం చర్చకు దారితీసింది.

## దర్శకుడిగా కొత్త ప్రయాణం

# కేఏ13 తో కిరణ్ అబ్బవరం

యువ హీరో కిరణ్ అబ్బవరం తన సినీ ప్రయాణంలో మరో కీలక అడుగు వేస్తూ కొత్త ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న 13వ చిత్రానికి తాత్కాలికంగా 'కేఏ13' అనే పేరును నిర్ణయించారు. ఈ చిత్రం రెగ్యులర్ చిత్రీకరణ నేటి నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్‌కు మరో ప్రత్యేకత ఏమిటంటే, కిరణ్ అబ్బవరం కేవలం హీరోగా మాత్రమే కాకుండా కథ, కథనం, దర్శకత్వ బాధ్యతలను కూడా స్వయంగా నిర్వ హిస్తున్నారు. నటుడిగా ఇప్పటికే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన, ఇప్పుడు దర్శకుడిగా కూడా తన అదృష్టాన్ని పరీక్షించు కోబోతున్నారు. జాయ్ ఫిల్మ్స్ పతాకంపై సుధాకర్ చాగంటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ప్రకటన పోస్టర్ సినీ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఓ లాడ్జ్ లేదా హోటల్ స్వాగత కేంద్రంలో కనిపించే గంటను నొక్కుతున్న దృశ్యంతో రూపొందించిన ఆ పోస్టర్, సినిమాలో ఏదో రహస్యభరితమైన అంశం దాగి ఉందనే సంకేతాలను ఇస్తోంది. చిత్ర వర్గాల సమాచారం ప్రకారం, 'కేఏ13' ఒక విభిన్నమైన కథాంశంతో రూపొందనున్న సస్పెన్స్ ప్రధాన చిత్రం కావచ్చని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు కిరణ్ అబ్బవరం చేసిన చిత్రాలకు భిన్నంగా ఈ సినిమా ఉండబోతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దర్శకుడిగా తొలి ప్రయత్నమే కావడంతో కిరణ్ అబ్బవరం ఈ చిత్రంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. కథ, పాత్రల రూపకల్పన నుంచి చిత్రీకరణ వరకు ప్రతి అంశాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం.



"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948**, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467